జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 16 పక్షపత్రిక ఆగస్టు 16-31, 2014



## 68వ స్వాతంత్ర్య దినోత్సవం


పశ్చిమగోదావరి జిల్లా
గుంటుపల్లి


విశాఖ జిల్లా
బొజ్జనకొండ

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక ఆగస్టు 16 -31 2014

సంపుటి - 5 సంచిక - 16

## లోపలి పేజీల్లో...

21వ శతాబ్దం మనదే కావాలి.......... 6
రండి దేశం కోసం పనిచేద్దాం.......... 7
అవినీతికి అడ్డుకట్ట వేసేదెలా?.......... 10
జ్యుడిషియల్ కమిషన్ బిల్లుకు ఆమోదం.......... 12
క్రోని కేపిటలిజం ఆర్థిక ప్రగతికి అడ్డంకి.......... 13
హవాలా రాకెట్‌లో బ్యాంకులు.......... 14
రాజకీయ పార్టీలకు టీవీ ఛానెళ్లు ఉండకూడదు.......... 16
రైతులకు లక్షన్నర రుణమాఫీలు చెల్లిస్తాం.......... 17
రైతులకు రుణమాఫీలు మేమే చెల్లిస్తాం.......... 19
తెలంగాణ రాష్ట్రం - సరికొత్త పంథా.......... 21
సిలికాన్ కారిడార్, డిజిటల్ రాష్ట్రంగా ఏపీ.......... 24
కోస్తాతీరం... స్వర్ణ సింహద్వారం.......... 26
పరిశ్రమలకు అనువుగా విద్య.......... 28
కొత్త ఆలోచనలకు రూ.1000 కోట్లు.......... 29
తీరనున్న గ్యాస్ కష్టాలు.......... 30
నల్లగొండ జిల్లా నడిమధ్య మునగాల.......... 31
విరూపమవుతోన్న వ్యవస్థాపకులు.......... 32

## సంపాదక వర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**
పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి

# ఈ పక్షం చాట్ మసాలా

1. నేనే సియం అభ్యర్థిని - ఒమర్ అబ్దుల్లా

   "ప్రకటించడానికి పార్టీలేదు తోడు నేతలు లేరు ఏం చేస్తారూ"

2. కాంగ్రెస్ తప్పులే గెలిపించాయి - అద్వానీ

   ఒప్పులు చేయకపోతే ఎవరికైనా అదే ప్రాప్తం

3. రుతుపవన విరామం

   దుమ్మా కొట్టడం మన నుండే నేర్చుకున్నట్లుంది

4. ప్రతి జిల్లాను హైదరాబాద్ చేస్తా - బాబు

   ఈ కలవరింతలు ఇకనైనా మాను బాబు

5. రుణమాఫీపై 'అర్థం' లేని షరతులు - రఘువీరా రెడ్డి

   'అర్థం' లేక ఆయన...అర్థం తెలియక మీరు

6. ఓటమికి రాహుల్ బాధ్యులు కాదు - ఆంటోని

   ఆయన కాదంటారని అందరికీ తెలిసిందే

   **బాధ్యులు ఎవరో బయట పెట్టండి చాలు**

7. మోదీ దేవదూత - వెంకయ్యనాయుడు

   దేవదూతను చేయటం తేలికే

   **- కానీ ప్రసాదం పంచాల్సివస్తుంది చూడండి**

8. తిరుమలలో పోటెత్తిన భక్తులు

   నేతల వాగ్దానాల మీద నమ్మకం పోయి .... వరాల కోసం దేవుల్లాట

9. వైకాపా జిల్లా అధ్యక్షుడిపై చెప్పుతో దాడి

   పరాయి పార్టీ చెప్పు కాదు కదా! సర్దుకుపొండి

10. వైద్యవిద్యలో మానవీయ పాఠాలు

    మానవీయ పాఠాలు నేర్చుకుంటే చదువుకు గుమ్మరించిన కోట్లు ఎలా వస్తాయి

❖ ❖ ❖




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

**ఫోన్ నంబర్లు :**
***040- 23311817, 23311819, 23311820, 23312829***

**ఫ్యాక్స్ : *040-23310612***

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. ***10*** ,
ఏడాది చందా : రు. ***200***
మూడేళ్ళ చందా : రు. ***500***

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# నేషనల్ జ్యుడీషియల్ కమీషన్‌కు స్వాగతం

## సంపాదకీయం

నేషనల్ జ్యుడీషియల్ అప్పాయింట్‌మెంట్స్ కమీషన్ బిల్లు - 2014ను పార్లమెంటు ఉభయసభలు ఆమోదించాయి. మన న్యాయవ్యవస్థను సంస్కరించడంలో ఇదొక చారిత్రాత్మకమైన ముందడుగు. ఇది చట్టం రూపం ధరించి ఆచరణలోకి రావడానికి ముందుగా 50 శాతం రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందాలి. ఆ తర్వాత దానిపై రాష్ట్రపతి రాజముద్రతో అమలులోకి వస్తుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని నెలల సమయం పడుతుంది.

పార్లమెంటు ప్రమేయం లేకుండా న్యాయమూర్తుల బృందమే (కొలీజియం) తమ నియామకాలను తామే చేసుకునే పద్ధతికి రాజ్యాంగం 121 సవరణ ద్వారా స్వస్తి చెప్పడం జరుగుతుంది.

కొత్తగా రూపుదిద్దుకోనున్న నేషనల్ జ్యుడీషియల్ కమీషన్ ఆరుగురు సభ్యులతో ఏర్పాటు అవుతుంది. దానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛైర్‌పర్సన్‌గా వుంటారు. అందులో ఇద్దరు సుప్రీంకోర్టు జడ్జీలతోపాటు, కేంద్ర న్యాయశాఖ మంత్రి మరో ఇద్దరు ప్రముఖ పౌరసమాజ ప్రతినిధులలో ఒకరు యస్.టి, యస్.సి, బి.సి, మైనారిటీ, మహిళల నుండి ఎంపికైన వారు వుంటారు.

ఈ నియామకాలను ప్రధాన మంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా వున్న కమిటీ ఎంపిక చేస్తుంది.

ఈ నేషనల్ కమీషన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో 24 హైకోర్టుల న్యాయమూర్తుల నియామకాలను చేస్తుంది. ఈ కమీషన్ ఏకాభిప్రాయ సాధన పద్ధతిలో అన్ని స్థాయిలలో న్యాయమూర్తుల ఎంపికను చేస్తుంది. ఇందులో ఇద్దరు సభ్యులు తిరస్కరిస్తే అలాంటి వారిని అప్పాయింట్‌మెంట్ చేసే వీలు లేకుండా చేశారు. ఏకాభిప్రాయ సాధనకు కనీసం 5 మంది సభ్యుల ఆమోదం తప్పనిసరి అవుతుంది.

ఈ కమీషన్ చేసిన సిఫారసుల ఆధారంగా రాష్ట్రపతి న్యాయమూర్తుల నియామకాలు చేస్తారు.

సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలను మరింత హేతుబద్ధంగా మరింత పారదర్శకంగా, మరింత విస్తరించిన భాగస్వామ్యంతో నెలకొల్పాలని లోక్‌సత్తా చాలకాలంగా పోరాడుతుంది. న్యాయవ్యవస్థలో ఆశ్రిత పక్షపాతాన్ని, అవినీతిని తొలగించడానికి మరింత పారదర్శకమూ, జవాబుదారీతనంతో కూడిన పద్ధతి వుండాలని కోరింది. న్యాయవ్యవస్థలో సంస్కరణలు ఒక సున్నితమైన అంశం అందుకే ఇలాంటి సమస్యకు తగిన పరిష్కారం వెదకడంలో న్యాయవ్యవస్థలో అత్యంత లబ్ధప్రతిష్ఠులైన జస్టిస్ వర్మ , జస్టిస్ కృష్ణయ్యర్, జస్టిస్ వెంకటాచలయ్యల సారధ్యంలో లోక్‌సత్తా ఒక నివేదికను రూపొందించి అప్పటి కేంద్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షనేతలకు అందించడం జరిగింది. 2013, 2014 నేషనల్ జ్యుడిషియల్ కమీషన్ బిల్లులకు ఆ నివేదికే ఆధారంగా వుంది. ఇప్పుడు దాదాపు అవే ప్రతిపాదనలు చట్టం కాబోతున్నాయి.

మనదేశంలో రాజ్యాంగం సర్వోత్కృష్టమైంది. దానికి లోబడే అన్ని రాజ్యాంగ వ్యవస్థలు పనిచెయ్యాల్సివుంది. ఈ రాజ్యాంగ వ్యవస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి వున్నా ప్రతి దానికీ చెక్స్ అండ్ బాలన్సస్ వున్నాయి. ఇందులో రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు మాత్రమే వుంది. అదీ రాజ్యాంగంలో పొందుపరచిన పద్ధతిలోనే జరగాలి. ఈ రాజ్యాంగ సవరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగబద్ధమైంది. పార్లమెంటు అధికారాల పరిధి లోనిది. అయినా చాలామందికి కొన్ని శంకలున్నాయి. ఇది న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి విఘాతం కలిగిస్తుందన్న ఆందోళన వారు వ్యక్తం చేస్తున్నారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియకీ, న్యాయవ్యవస్థ పనితీరుతో రాజకీయ జోక్యానికీ మధ్య తేడాను అందరూ గుర్తించాలి.

ఈ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయమూర్తుల నియామకం మరింత విస్తృతం, పారదర్శకం, జవాబుదారీతనం కాబోతున్నది. ఇందులో న్యాయవ్యవస్థ, ప్రభుత్వం, పౌరసమాజ ప్రముఖులకు పాత్ర కల్పించడం జరిగింది. తమ నియామకాలు తామే నిర్వహించేకునే పద్ధతి కంటే ఇది ఎన్నో రెట్లు మేలైనది - మంచి ఫలితాలనిచ్చేదిగా వుంటుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణను అందరూ స్వాగతించాలి.

# 21వ శతాబ్దం మనదే కావాలి

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ పిలుపు

**21వ** శతాబ్దం మనదేనని, అందుకు కావల్సిన దృఢనిశ్చయం, శక్తి, జ్ఞానం, విలువలు, ఐక్యత మనవద్ద ఉన్నాయని రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ పేర్కొన్నారు. ఈ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 68వ స్వాతంత్ర్య దినోత్సవం (67వ వార్షికోత్సవం) సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గురువారం మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. %“““%శాంతియుతంగా ముగిసిన ఇటీవలి ఎన్నికల ప్రక్రియ ద్వారా మన వ్యక్తిగత, సమష్టి స్వేచ్ఛను మరోసారి చాటిచెప్పాం. 30 ఏళ్ల తర్వాత ఒకపార్టీ పూర్తిమెజారిటీ సాధించి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత ఎన్నికల్లో నమోదైన 58 పోలింగ్‌శాతంకన్నా ఈసారి మరింత ఎక్కువగా (66 శాతం) నమోదైన పోలింగ్‌శాతం మన ప్రజాస్వామ్యంలోని జీవశక్తిని వెల్లడించింది. ఈ విజయం ప్రజల విస్తారమైన ఆకాంక్షలను తీర్చటం కోసం అవసరమైన విధాన, ఆచరణ, పాలనపరమైన సంస్కరణలను చేపట్టటానికి ఒక అవకాశాన్ని ఇచ్చింది. ప్రజల సంక్షేమం కోసం ఆర్థిక, సామాజిక వనరుల్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవటమే ప్రజాస్వామ్యంలో సరైన పాలన. రాజకీయ ప్రక్రియలో పౌరసమాజానికి, యువతకు భాగస్వామ్యం కల్పిస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, సమదృష్టితో, చట్టాల ప్రాతిపదికన సాగే పాలనే ఉత్తమ పాలన.



### పేదరికంలో మూడోవంతు జనాభా

ఇప్పటివరకూ పేదరికాన్ని తగ్గించే విధానాలను మనం చేపట్టాం. ఇక మీదట పేదరికాన్ని నిర్మూలించే విధానాలను రూపొందించుకోవాల్సి ఉంది. గత ఆరుదశాబ్దాల్లో పేదరికం దేశజనాభాలో 60 శాతం నుంచి 30 శాతానికి తగ్గింది. ఇప్పటికీ మూడోవంతు జనాభా దారిద్ర్యరేఖకు దిగువనే ఉంది. వీరందరూ ఆహారం, నివాసం, విద్య, ఉద్యోగం వంటి అత్యవసరాల కోసం మరో తరంపాటు వేచి ఉండలేరు. వేచి ఉండొద్దు కూడా. ఆర్థికాభివృద్ధి ఫలాలు పేదల్లోకెల్లా పేదలకు చేరాల్సిందే. గత రెండేళ్లలో వృద్ధిరేటు మందగించినా మొత్తమ్మీద గత పదేళ్లలో మన ఆర్థికవ్యవస్థ ఏటా 7.6 శాతం సగటురేటుతో పురోగమించింది. దీనిని 8 శాతానికి తీసుకెళ్లాలి. ఆర్థికాభివృద్ధిలో విద్య ఒక విడదీయలేని భాగం. మనవిద్యాసంస్థలు విద్యార్థుల్లో దేశభక్తిని, జాలిని, ప్రేమను, బహుళత్వం పట్ల సహనాన్ని, స్త్రీల పట్ల గౌరవాన్ని, విధుల్లో అంకితభావాన్ని, ఆచరణలో జవాబుదారీతనాన్ని, ప్రవర్తనలో స్వీయనియంత్రణను, క్రమశిక్షణను, జీవితంలో నిజాయితీని పెంపొందించాలి.

### శుభ్రత ఆత్మగౌరవానికి నిదర్శనం

మన ఆలోచనలే మన పనులను నిర్దేశిస్తాయి. మనచుట్టూ శుభ్రమైన పరిసరాలుంటే ఆలోచనలు కూడా అంతే పరిశుద్ధంగా ఉంటాయి. శుభ్రత అనేది ఆత్మగౌరవానికి నిదర్శనం. 2019లో గాంధీజీ 150వ జయంతి నాటికి భారత్‌ను శుభ్రమైనదేశంగా మార్చుదామన్న ప్రధాని మోడీ పిలుపు ప్రశంసనీయం. అసహనం, హింస అనేవి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే అంశాలు. రెచ్చగొట్టే వ్యాఖ్యలనేవి విష బిందువుల్లాంటివి. వీటిపైన ఆధారపడేవారు మనదేశ విలువలను ఎంతమాత్రం అర్థం చేసుకోలేరు. ప్రజాస్వామ్యానికి, మతసామరస్యానికి, సమతాభావానికి మనదేశం ఒక ధ్రువతార వంటిది. ఈ విలువలను మనం ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడుకోవాలి. ■



# రండి...దేశం కోసం పనిచేద్దాం

**125 కోట్ల మంది చేయీ చేయీ కలిపితే మనకు తిరుగులేదు**

- కుల, మత, ప్రాంతీయ తత్వాలకు పాతరేద్దాం
- దేశ ప్రజలకు ప్రధాని పిలుపు
- జన్-ధన్ యోజన, సంసద్ ఆదర్శ్‌గ్రామ్ యోజనలను ప్రకటించిన మోడీ
- మేడ్ ఇన్ ఇండియా మంత్రం
- ప్రణాళికా సంఘం అవసరం ఇక లేదు
- అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం ఉండేలా సరికొత్త సంస్థను తీసుకొస్తామని వెల్లడి
- స్ఫూర్తిదాయకంగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం

***ఏదైనా పని ఉండి ఎవరి సాయమైనా కోరి వెళ్తే "దాని వల్ల నాకు ఒనగూరే ప్రయోజనమేమిటి?" అని ప్రశ్నించే వాతావరణం ఇప్పటి సమాజంలో ఉంది. దేశం కోసం చేసే పనులు కొన్ని ఉంటాయి. "దేశ ప్రయోజనాల కోసం నేనున్నాను. ఈ రంగంలో నేను మార్గదర్శకంగా ఉండాలి." అన్న భావనను జీర్ణించుకోవాలి***

***దేశప్రజలందరూ కలిసికట్టుగా పని చేస్తే సాధించలేనిదేమీ లేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మలుచుకుందామని, సామాజిక రుగ్మతలను పారదోలుదామని పిలుపునిచ్చారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి... ఎర్రకోటపై నుంచి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగాన్ని వెలువరించిన మోడీ.. భారత్‌ను నవ్యపథాన నడిపించే త్రిసూత్రాలను ఆవిష్కరించారు. ఆర్థికవ్యవస్థను పరుగులు పెట్టించడం, సామాజిక అజెండా, ప్రభుత్వ విధానాల్లో చేపట్టబోయే మార్పులు.. ఈ 3అంశాల కేంద్రకంగా ప్రధాని ప్రసంగం సాగింది. మారిన పరిస్థితుల్లో ప్రణాళికాసంఘం అవసరం తీరిందని, దాని స్థానంలో సరికొత్త వ్యవస్థను పరిచయం చేస్తామని ప్రకటించారు. ప్రధానమంత్రి జన్-ధన్‌యోజన, సంసద్ ఆదర్శ్ యోజనలను క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారు. ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...***

"నేను ఢిల్లీకొచ్చాక ఇక్కడి పరిస్థితులు చూసి ఆశ్చర్యపోయాను. ఒక ప్రధాన ప్రభుత్వంలో అంతర్గతంగా డజన్ల కొద్దీ వేర్వేరు ప్రభుత్వాలు నడుస్తున్నట్లుగా ఉంది. ఒకదానికి వ్యతిరేకంగా మరొకటి సుప్రీంకోర్టును ఆశ్రయించేటంత ఘర్షణ ఆయా విభాగాల మధ్య ఉంది. ఇంతటి అనైక్యత ఉంటే దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం ఎలా? ప్రభుత్వమంటే వేర్వేరు విభాగాల కూర్పులా కాకుండా దేహంలా పనిచేసే ఏకీకృత వ్యవస్థలా మార్చే ప్రయత్నం చేస్తున్నాను.

ఎంతో సంపన్నులై ఉండీ తల్లిదండ్రులను చూడని అన్నదమ్ములను చూశాను. ఒకే ఒక్క కుమార్తె అయినప్పటికీ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో చూసుకోవడం కోసం వివాహం సహా అన్నీ త్యాగం చేసిన కుటుంబాలనూ చూశాను.

కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం, సామాజిక, ఆర్థిక వివక్ష.. ఇవన్నీ కూడా మన ప్రగతికి అవరోధాలు. ప్రయోగాత్మకంగా... పదేళ్ల పాటు ఇటువంటి వాటన్నింటిపైనా మారటోరియం విధించుకుందామని తీర్మానం చేసుకుందాం. శాంతి వల్ల ఎంతటి బలం సమకూరుతుందో మీరే చూస్తారు.

125కోట్ల మంది ప్రజలు ఒక్క అడుగు ముందుకు వేస్తే దేశం 125కోట్ల అడుగుల ముందుకు వెళ్లినట్లే. దేశ ఆకాంక్షల కోసం 125కోట్ల మంది పౌరులూ చేయీ చేయీ కలిపి ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. అదే ప్రజాస్వామ్యానికి అసలు సిసలు అర్థం.

మేడ్ ఇన్ ఇండియా సందేశం సర్వత్రా వినిపించాలి. తయారీ రంగంలో మనం దూసుకెళ్లాలి. ఇతర దేశాల వారూ ఇక్కడే వస్తువులను తయారు చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా అందరికీ విజ్ఞప్తి

చేస్తున్నా. రండి! ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులయినా, ఆటోమొబైల్ ఉత్పత్తులైనా మరేదైనా సరే.. ఇక్కడకు వచ్చి తయారు చేయండి. దిగుమతుల అవసరం లేకుండా చేసుకోవడంతో పాటు ఎగుమతి చేసే స్థాయికి మనం ఎదగాలి. మొబైల్‌ఫోన్లు, ఐప్యాడ్లు, టీవీలు ఇలా ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువునూ ఇక్కడే తయారు చేస్తే మన ఖజానాకు ఎంతో లాభం.

డిజిటల్ ఇండియా అన్నది మన కల కావాలి. ఈ డిజిటల్ ఇండియా పేదల కోసం. ప్రతి పేదవాడూ తన బ్యాంకు ఖాతాను తన మొబైల్ ఫోన్ నుంచి నిర్వహించే విధంగా డిజిటల్ ఇండియా అవతరించాలి. వైద్యుల కొరత ఉండే మారుమూల గ్రామాలకూ బ్రాడ్‌బాండ్ అనుసంధానత ద్వారా టెలిమెడిసన్ వంటి పద్ధతుల ద్వారా వైద్యసేవలు అందించొచ్చు. ఆ విధంగానే పాఠాలూ చెప్పవచ్చు.

"ప్రణాళికాసంఘాన్ని అప్పటి పరిస్థితులు, అవసరాలను బట్టి ఏర్పాటు చేశారు. ఇటీవలి సంవత్సరాల్లో దేశాభివృద్ధికి ప్రణాళికాసంఘం తనదైన పద్ధతిలో కృషి చేసింది. అందుకు ప్రణాళికాసంఘమంటే నాకు గౌరవమే. కానీ ప్రస్తుతమున్న పరిస్థితులు వేరు. ప్రపంచవ్యాప్తంగా కూడా పరిస్థితులు మారాయి. ఆర్థికకార్యకలాపాలకు ప్రభుత్వాలు ఇంకేమాత్రం కేంద్రకంగా లేవు. రాష్ట్రప్రభుత్వాలు.. అభివృద్ధి కేంద్రాలుగా అవతరిస్తున్నాయి. రాష్ట్రాలు ముందుకెళ్లడం ద్వారానే భారత్‌ను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం. మన సమాఖ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలన్నా, అభివృద్ధికి వారసత్వంగా మలచాలన్నా ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి బృందంగా పని చేయాలి. అందుకే ప్రణాళికాసంఘం చాలా పాత వ్యవస్థ అని చెబుతున్నా. ఒక్కోసారి పాత ఇంటి మరమ్మతుకు ఎంతో ఖర్చు చేసినా మనకు సంతృప్తి అనిపించదు. కొత్త ఇల్లు కట్టుకోవడం మంచిది అని

## మోడీ ప్రకటించిన 3 పథకాలు

**పేదలకు బ్యాంకుసేవలు.. జన్‌ధన్**

పేద ప్రజలను బ్యాంకింగ్ సేవల రంగంలో అనుసంధానించటమే లక్ష్యంగా ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన' అనే పథకాన్ని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ పథకం కింద పేదలకు బ్యాంకుఖాతా, ఏటీఎం కార్డు, రూ.లక్ష బీమా, రూ.ఐదువేల ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలను కల్పిస్తారు. జన్‌ధన్ యోజనలో భాగంగా తొలుత 15 కోట్లమంది పేదలకు బ్యాంకు సేవలు లభించనున్నాయి.

**ఇంటింటికీ మరుగుదొడ్డి... పరిశుభ్ర భారత్**

జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి (2019) నాటికి దేశాన్ని పరిశుభ్రమైన భారత్‌గా మలుచుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో నిరుపేద మహిళలు మరుగుదొడ్డి సౌకర్యంలేక మలవిసర్జన కోసం బహిరంగ ప్రదేశాలకు వెళ్తారు. ఎవరికంటాపడవద్దని చీకటిపడేవరకూ వేచి చూస్తుంటారు. అప్పటివరకూ వాళ్ల శరీరం ఎంతటి బాధను అనుభవిస్తుందో ఊహించగలరా? ఎన్ని వ్యాధులు, శారీరక సమస్యలు, వారిని చుట్టుముడతాయో ఊహించగలరా? మన తల్లుల, అక్కచెల్లెళ్ళ గౌరవాన్ని కాపాడుకోవటం మనందరి సమష్టి బాధ్యత కాదా? అని ప్రశ్నించారు. పేదలకు గౌరవాన్ని తీసుకురావాలంటే అది పారిశుద్ధ్యం నుంచే మొదలవ్వాలని, వచ్చే అక్టోబర్ 2 నుంచి "పరిశుభ్ర భారత్" ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని, ప్రతీ పాఠశాలలో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్డినిన నిర్మించాలని, దీనికోసం ఎంపీలు తమ ఎంపీల్యాడ్స్ నిధులను వినియోగించాలని, కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చి సహకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

**ప్రతీ ఎంపీ... ఒక ఆదర్శ గ్రామం**

2016 లోపు ప్రతీ ఎంపీ తన నియోజకవర్గంలో కనీసం ఒక్క గ్రామాన్ని ఆదర్శగ్రామంగా రూపొందించటానికి కృషి చేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. "సంసద్ ఆదర్శ గ్రామ్ యోజన" అనే పథకం కింద దీనికి సంబంధించిన వివరాలను అక్టోబర్ 11న జయప్రకాష్ నారాయణ్ జయంతి రోజున ప్రకటిస్తానని, చెప్పారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పచ్చదనం తదితర ప్రమాణాలరీత్యా ఆదర్శగ్రామం రూపొందాలని తెలిపారు. నగరాలకు చెందిన ఎంపీలు, రాజ్యసభ ఎంపీలు తమకు నచ్చిన గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఈ పథకాన్ని అమలుచేయవచ్చన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వాలను కూడా దీంట్లో భాగస్వాములను చేస్తామని చెప్పారు. ప్రతీ రాష్ట్రంలో ఎమ్మెల్యేలందరూ తమతమ నియోజకవర్గాల్లో ఒక ఆదర్శగ్రామాన్ని రూపొందిస్తే అద్భుతాలు సాధ్యమవుతాయన్నారు. ఒక ఆదర్శగ్రామం తన చుట్టూ ఉన్న అనేక గ్రామాలకు స్ఫూర్తినిస్తుందని, మోడీ తెలిపారు. 2016 నుంచి 2019లో సాధారణ ఎన్నికలలోపు మరో రెండు గ్రామాలను ఎంపిక చేసుకొని ఆదర్శగ్రామాలుగా రూపొందించాల్సి ఉంటుందన్నారు.

అనిపిస్తుంది. అందువల్ల త్వరలోనే ప్రణాళికాసంఘం స్థానంలో కొత్త సంస్థను తీసుకొస్తాం. రాష్ట్రప్రభుత్వాల ఆకాంక్షలను ప్రోత్సహించేలా, సమాఖ్యనిర్మాణాన్ని బలోపేతం చేసేలా, వనరులను సద్వినియోగం చేసుకునేలా, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేలా నూతన ఆలోచన విధానంతో, కొత్తరూపురేఖలతో ఈ సంస్థ ఉంటుంది."

- **మీ ముందు నేను ప్రధానమంత్రిగా కాదు ప్రధాన సేవకుడిగా నిలబడ్డా. భారతీయులందరికీ ప్రధాన సేవకుడిగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా...**
- **ఒక పేద, సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఎర్రకోట నుంచి దేశాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగించటం అనేది భారత ప్రజాస్వామ్యానికి ఉన్న శక్తిని తెలియజేస్తుంది. మన రాజ్యాంగకర్తలకు శిరస్సు వంచి ప్రణమిల్లుతున్నా...**
- **పేదరికం పై యుద్ధాన్ని ప్రకటించి... మనం విజయం సాధించలేమా? పేదరికాన్ని ఓడిద్దాం...**
- **ప్రపంచానికి పిలుపునిస్తున్నా... మా వద్ద నైపుణ్యం, ప్రజ్ఞాపాటవాలున్నాయి. రండి! భారత్ లో మీ ఉత్పత్తులను తయారుచేసుకోండి. ఆ తర్వాత ఎక్కడైనా విక్రయించుకోండి.**
- **మీ చేతుల్లో తుపాకి ఉంటే రక్తప్రవాహాలతో భూమి ఎరుపెక్కుతుంది. తుపాకి బదులు మీ చేతుల్లో నాగలి ఉంటే భూమి ఆకుపచ్చని వనంగా మారుతుంది.**
- **మెజారిటీ బలాన్నే నమ్ముకొని ముందుకు వెళ్ళటంపై మాకు నమ్మకం లేదు. కావల్సింది మెజారిటీ కాదు.. ఏకాభిప్రాయం. మేం ప్రతీ ఒక్కరితో కలిసి పనిచేస్తున్నాం.**
- **భారత్ అంటే పాములు పట్టేవాళ్ళకు, మంత్రగాళ్లకు నిలయమని ప్రపంచం భావిస్తూ ఉండేది. కానీ, మన యువత ఐటీ నైపుణ్యంతో ప్రపంచాన్ని అబ్బురపరిచింది.**
- **స్త్రీ పురుష నిష్పత్తిలో అసమానతలకు దేవుడు కారణం కాదు. తల్లి గర్భం లోకి ఆడశిశువుల ప్రాణాలు తీయవద్దని వైద్యులను కోరుతున్నా. కుమారుడి కోసం కూతురిని చంపొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నా...**
- **తల్లిదండ్రులు తమ కుమార్తెల గురించి ఎప్పటికప్పుడు పట్టించుకుంటూ హద్దులు దాటకుండా చూస్తున్నట్లుగానే కుమారుల్ని హద్దుల్లో ఉంచాలి. అత్యాచారం జరిపే ప్రతి మగవాడూ ఎవరో ఒక కుమారుడే కదా?** ■

## ప్రతీ ఎంపీ.. ఒక ఆదర్శ గ్రామం

2016లోపు ప్రతీ ఎంపీ తన నియోజకవర్గంలో కనీసం ఒక్క గ్రామాన్ని ఆదర్శగ్రామంగా రూపొందించటానికి కృషి చేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. "సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన" అనే పథకం కింద దీనికి సంబంధించిన వివరాలను అక్టోబర్ 11న జయప్రకాశ్ నారాయణ్ జయంతి రోజున ప్రకటిస్తానని చెప్పారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పచ్చదనం తదితర ప్రమాణాలరీత్యా ఆదర్శగ్రామం రూపొందాలని తెలిపారు. నగరాలకు చెందిన ఎంపీలు, రాజ్యసభ ఎంపీలు తమకు నచ్చిన గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఈ పథకాన్ని అమలుచేయవచ్చన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వాలను కూడా దీంట్లో భాగస్వాములను చేస్తామని చెప్పారు. ఒక ఆదర్శగ్రామం తన చుట్టూ ఉన్న అనేక గ్రామాలకు స్ఫూర్తినిస్తుందని మోడీ తెలిపారు. 2016 నుంచి 2019లో సాధారణ ఎన్నికలలోపు మరో రెండు గ్రామాలను ఎంపిక చేసుకొని ఆదర్శగ్రామాలుగా రూపొందించాల్సి ఉంటుందన్నారు.

## పేదలకు బ్యాంకుసేవలు.. జన్‌ధన్

పేదప్రజలను బ్యాంకింగ్‌సేవల రంగంతో అనుసంధానించటమే లక్ష్యంగా "ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన" అనే పథకాన్ని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ పథకం కింద పేదలకు బ్యాంకుఖాతా, ఏటీఎం కార్డు, రూ.లక్ష బీమా, రూ.ఐదువేల ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాలను కల్పిస్తారు. జన్‌ధన్ యోజనలో భాగంగా తొలుత 15 కోట్లమంది పేదలకు బ్యాంకు సేవలు లభించనున్నాయి.

## ఇంటింటికీ మరుగుదొడ్డి.. పరిశుభ్ర భారత్

జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి (2019) నాటికి దేశాన్ని పరిశుభ్రమైన భారత్‌గా మలుచుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. "మనదేశంలో నిరుపేద మహిళలు మరుగుదొడ్డి సౌకర్యంలేక మలవిసర్జన కోసం బహిరంగప్రదేశాలకు వెళ్తారు. మన తల్లుల, అక్కచెల్లె గౌరవాన్ని కాపాడుకోవటం మనందరి సమష్టిబాధ్యత కాదా?" అని ప్రధాని ప్రశ్నించారు. వచ్చే అక్టోబర్ 2 నుంచి "పరిశుభ్ర భారత్" ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని, ప్రతీ పాఠశాలలో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్డిని నిర్మించాలని.. దీనికోసం ఎంపీలు తమ ఎంపీల్యాడ్స్ నిధులను వినియోగించాలని, కార్పొరేట్‌సంస్థలు ముందుకొచ్చి సహకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

# అవినీతికి అడ్డుకట్ట వేసేదెలా?

- డా॥ జయప్రకాష్ నారాయణ్

ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఇటీవల జి-8 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు బ్రిటన్ వెళ్లినప్పుడు అవినీతి గురించి ప్రస్తావించారు. ఆర్థిక సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిందని ఆయన అన్నారు. ఇది సరైన వాదనేనా? దీన్ని సమర్థించగలమా? ఇంతకీ అవినీతి పెరుగుతోందా, తరుగుతోందా? అవినీతి పూర్తిగా నిర్మూలించకపోయినా, కనీస స్థాయికైనా తగ్గించగలమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు అన్వేషించవవలసి ఉంది.

**కారణాలు...**

అవినీతిని అంచనావేసి, కచ్చితమైన నిర్ణయాలకు రావడం సాధ్యమే. కొన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణల ప్రభావాన్ని అవగతం చేసుకోవడానికి మన అనుభవం, లోకజ్ఞానం తోడ్పడతాయి. టెలికాం రంగాన్ని తీసుకొందాం. దశాబ్దం క్రితం వరకూ టెలిఫోన్ కనెక్షన్ తీసుకోవడమన్నది వ్యయ ప్రయాసలతో కూడుకొన్న పని. ప్రభుత్వ గుత్తాధిపత్యం, లైసెన్సులు కోటాలపై ఆధారపడిన వ్యవస్థవల్ల డిమాండ్‌కు సరిపడా సరఫరా ఉండేది కాదు. కొరతగా ఉన్న వస్తు సేవల కోసం విపరీతమైన పోటీ ఏర్పడినప్పుడు అవినీతి అనివార్యం. టెలిఫోన్ కనెక్షన్లు, సిమెంటు పర్మిట్లు, చక్కెర కోటాలు, ఉక్కుపై నియంత్రణలు, లైసెన్సుల జారీ తీరుతెన్నులు దేశవ్యాప్తంగా అవినీతి పాతుకుపోవడానికి కారణమయ్యాయి. దేశ ప్రజల ఆర్థిక స్వేచ్ఛ ఇతరుల దయాభిక్షపై ఆధారపడే స్థాయికి దిగజారింది. తరవాత పరిస్థితి మారింది. పోటీ విపరీతంగా పెరిగింది. ఎన్నో అవకాశాలు విచ్చుకున్నాయి. కొత్త సాంకేతిక ప్రక్రియలు తెరమీదికి వచ్చాయి. దాంతో ఉత్పత్తి పెరిగింది. వ్యయం తగ్గింది. నాణ్యత మెరుగైంది. అవినీతికి అడ్డుకట్టపడింది. నేటి యువతరం నమ్మకపోవచ్చు కానీ, మోటారుకారు అంటే గతంలో గగన కుసుమమే. ఒకేసారి భారీగా డబ్బు కట్టాల్సి వచ్చేది.

ప్రత్యక్ష పోటీకి అవకాశం కల్పించని రంగాల్లో కూడా సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శకతవల్ల పరిస్థితులు మెరుగుపడ్డాయి. రైల్వే రిజర్వేషన్లు ఇందుకు మంచి ఉదాహరణ. ఒకప్పుడు బెర్తు కావలంటే సంబంధిత అధికారి చేయి తడపాల్సి వచ్చేది. ఆన్‌లైన్ కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్‌తో అవినీతి చాలావరకు తగ్గింది. అనేక రాష్ట్రాల్లో జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, భూమి రికార్డుల విషయంలో కంప్యూటరీకరణవల్ల ప్రజలకు అనవసర కష్టనష్టాలు తప్పాయి. అవినీతికీ కళ్ళెం పడింది. 'పాన్'ను ప్రవేశపెట్టడంతో పాటు పన్నుల విధానాన్ని సరళతరం చేసిన దరిమిలా ఆదాయ పన్ను శాఖలో అవినీతి గణనీయంగా తగ్గింది. ప్రత్యేకించి పాస్‌పోర్టుల జారీ ప్రక్రియ అద్భుతంగా మెరుగుపడింది. ప్రస్తుతం మనదేశంలోని చాలా ప్రాంతాల్లో సహేతుకమైన గడువులోగా పాస్‌పోర్టులు జారీ చేస్తున్నారు. వేగవంతమైన ప్రక్రియలు, దరఖాస్తు ఫారాలను సునాయసంగా అందుబాటులో ఉంచటం, ఆన్‌లైన్ పర్యవేక్షణ కారణంగా అవినీతి, జాప్యం బాగా తగ్గాయి. ఆర్థిక సరళీకరణ, అమరికలు లేని విధానాలవల్ల ఒనగూడిన ప్రయోజనాలివి. ఈ విధానాలవల్ల కొన్ని రంగాల్లో అవినీతి చాలా తగ్గింది. పరిస్థితులు మెరుగుపడ్డాయి. ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు మరిన్ని చర్యలు తీసుకొంటే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుంది. వ్యాట్‌ను ప్రవేశపెట్టడంతోపాటు సరళీకృత, పారదర్శక విధానాలను అనుసరించడం వల్ల, ఆన్‌లైన్ కంప్యూటరైజేషన్ వల్లపరోక్ష పన్నుల వసూళ్లు తప్పనిసరిగా మెరుగుపడతాయి. అధికారాలను వికేంద్రీకరిస్తే అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. అవినీతి తగ్గుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన సమాచార హక్కు చట్టం పారదర్శకతను పెంపొందిస్తుంది. నిరంకుశత్వానికి, అవినీతికి అడ్డుకట్ట వేస్తుంది.

ఇదంతా చూస్తుంటే అంతా బాగానే ఉందని, నిరాశ నిస్పృహలకు లోనయ్యే పనే లేదని అనిపిస్తుంది. అంత మాత్రాన దిలాసాగా ఉండే పరిస్థితే లేదు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టి.ఐ.) విడుదల చేసిన నీతిమంతమైన దేశాల చిట్టాలో మనం ఇప్పటికీ అడుగునే ఉన్నాం. అనేక రంగాల్లో అవినీతి రాజ్యమేలుతోందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ ఇటీవల నిర్వహించిన టి.ఐ. ఇండియా సర్వేలో వెల్లడైంది. ఈ సర్వే కోసం ఆరు ఆవశ్యక సేవా రంగాలను, అయిదు మౌలిక సేవా రంగాలను ఎంచుకొన్నారు. సర్వే జరిపిన ఆవశ్యక సేవారంగాల్లో గ్రామీణ పరపతి సంస్థలు, ఆదాయం పన్ను

విభాగం, మునిసిపాలిటీలు, న్యాయవ్యవస్థ, రెవెన్యూ, పోలీసుశాఖ ఉన్నాయి. మౌలిక సేవారంగాల్లో పాఠశాలలు, నీటి సరఫరా, ప్రజా పంపిణీ, విద్యుత్తు, ప్రభుత్వ ఆస్పత్రుల స్థితిగతుల్ని పరిశీలించారు. సర్వే ఫలితాలు ఆసక్తికరంగా ఉన్నాయి. మౌలిక సేవారంగాల్లో కన్నా ఆవశ్యక సేవారంగాల్లో అవినీతి అధికంగా ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. ఇది మొట్టమొదట గమనించాల్సిన ముఖ్యమైన విషయం. పూర్తిగా ప్రభుత్వ అధీనంలో ఉన్న మునిసిపాలిటీలు, రెవెన్యూ, పోలీసు వ్యవస్థలు అవినీతికి ఆలవాలమైనట్లు తేలింది. ప్రభుత్వ గుత్తాధిపత్యం అంతగా లేని గ్రామీణ పరపతి సంస్థల్లో మాత్రం అవినీతి తక్కువగా నమోదైంది. మౌలిక రంగాల్లో తీసుకొంటే- ప్రభుత్వ రంగంలోని పాఠశాలలు, నీటి సరఫరా, ప్రజా పంపిణీ వ్యవస్థలు, ఆసుపత్రులు క్రమేపీ ప్రజానీకానికి దూరమవుతున్నాయి. ఖర్చు భరించగలిగిన వారంతా ప్రైవేటు రంగంవైపు మొగ్గుచూపుతున్నారు. అందువల్ల ఈ రంగాల్లో అవినీతి కొంత తక్కువగా ఉంది. విద్యుత్ రంగం మాత్రం ఇందుకు మినహాయింపు. ప్రభుత్వ గుత్తాధిపత్యంలోనే కొనసాగుతున్న ఈ రంగంలో అవినీతి 'షాక్' కొడుతోంది. ఆరోగ్య రంగం అనారోగ్యంతో కునారిల్లుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులైనా, ప్రైవేటు ఆసుపత్రులైనా ఒకటే. రోగుల్లో దాదాపు సగంమంది నేటికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందుతున్నారు. దాంతో సర్కారు దవాఖానాలకు డబ్బు జబ్బు పట్టుకొంది. మౌలిక సేవారంగాల్లో అవినీతి కూపంలో కూరుకుపోయిన వాటిలో ప్రభుత్వ ఆసుపత్రులదే అగ్రస్థానం.

**తారతమ్యాలు...**

అవినీతి విషయంలో వివిధ రాష్ట్రాల మధ్య తేడాలు ఉండటం మనం గమనించాల్సిన రెండో అంశం. ఎన్నో వైవిధ్యాలు, వైరుధ్యాలతోకూడుకొన్న దేశం మనది. వివిధ విషయాల్లో సగటు తీసుకొని దేశమంతటికీ దాన్ని వర్తింపజేస్తుంటాం. అన్ని సందర్భాల్లో అది సరికాదు. అవినీతి విషయంలో వివిధ రాష్ట్రాల మధ్యగల అంతరాలు గమనార్హమైనవి. కేరళ, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లలో అవినీతి తక్కువగా ఉంటే- బీహార్, జమ్ముకాశ్మీర్‌లలో అది వేళ్లూనుకుపోయి ఉంది. అవినీతిలో ఎవరి స్థానం ఏమిటన్నది కచ్చితంగా అంచనా వేయడం కష్టం. కానీ అవినీతికి, పరిపాలన తీరుకు మధ్య సంబంధం ఉందని స్పష్టమవుతోంది. అధికారాల వికేంద్రీకరణ, మీడియా క్రియాశీలత, పౌరుల చైతన్యం, పటిష్టమైన అవినీతి నిరోధక యంత్రాంగం, వివేకవంతమైన నాయకత్వం ఉన్నచోట అవినీతికి తావుండదు. అధికారాలన్నీ కొందరి గుప్పిట్లోనే కేంద్రీకృతం కావడం, చట్టం చట్టుబండలైపోవడం, స్థానిక మీడియా పెద్దగా పట్టించుకొనకపోవడం, నీతి, రీతిలోని పరిపాలన సాగడం- అవినీతి తోడ్పడతాయి.

అవినీతి కార్యకలాపాల ద్వారా ప్రజాసేవలకులు అపార సంపదను కూడబెట్టుకొంటున్నారు. మనం పరిశీలించాల్సిన మూడో అంశమిది. టి.ఐ.-సి.ఎం.ఎస్.సర్వే ప్రకారం పదకొండు సేవారంగాల్లో కనీసం రూ॥21,000 కోట్ల మేరకు అవినీతి చోటుచేసుకొంది. దేశంలోఅన్ని రంగాల్లో అవినీతిని పరిగణనలోకి తీసుకొంటే, అంతకన్నా పదిరెట్లు ఉంటుంది. పరోక్ష పన్నులు అవినీతికి అలంబనగా మారాయి. వీటిలో రాష్ట్రాల స్థాయిలో అమ్మకం పన్ను, ఎక్సైజ్ సుంకం; యూనియన్ స్థాయిలో కేంద్ర ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్ సుంకం ఉన్నాయి. మనదేశంలో రోజుకు 30 లక్షల ట్రక్కులు వస్తు సామగ్రిని రవాణా చేస్తుంటాయి. చెక్‌పోస్టులు, ఆక్ట్రాయ్, ఎంట్రీ పన్నుల పుణ్యమా అని ఒక్కో ట్రక్కువాలా రోజుకు కనీసం 200 రూపాయలు లంచం ఇచ్చుకోవలసి వస్తుంది. దీని ప్రకారం ఈ ఒక్క రంగం నుంచే ఏడాదికి రూ॥22 వేల కోట్ల వరకు అవినీతిపరుల జేబుల్లోకి చేరుకొంటున్నాయి. అధికారుల బదిలీలు, కాంట్రాక్టులు, టెండర్లు, మౌలికరంగ ప్రాజెక్టుల నిర్మాణం, అధికార దుర్వినియోగం- అవినీతికి కారణభూతమవుతున్నాయి.

**రాజకీయ సంస్కరణలు కీలకం**

ఇదంతా గమనించినప్పుడు రెండు అంశాలు స్పష్టమవుతాయి. పోటీ, విస్తృత అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శకత ఉన్నచోట అవినీతి తగ్గుతోంది. అదే సమయంలో - ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని తొలగించలేని రంగాల్లో అవినీతి పెచ్చుమీరుతోంది. ఇది మొదటి అంశం. అక్రమ ధనమే మన రాజకీయ వ్యవస్థకు ఇంధనంగా కొనసాగుతోంది. దాని పర్యవసానమే అవినీతి ప్రజ్వలనం. ఇది రెండో అంశం. సరళీకరణవల్ల ఆర్థిక రంగంలో అవినీతికి అడ్డుకట్ట పడినప్పటికీ, ఇతర రంగాలోల అది ప్రమాదకర స్థాయిలో పెచ్చరిల్లుతోంది. అది రాజకీయ ప్రేరితమైనది. రాజకీయ సంస్కరణలతోనే దాన్ని నిరోధించాల్సి ఉంటుంది. అవినీతిని గణనీయంగా తగ్గించవచ్చు. అందుకు గట్టి కృషి, స్థిర సంకల్పం, అన్నింటినీ మించి దీర్ఘకాల ప్రభావం చూపగల రాజకీయ సంస్కరణలు ముఖ్యం. ■

**(జేపీ భవిష్యత్ భారతం జూలై 18, 2005)**

# జ్యుడిషియల్ కమిషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం

- న్యాయవ్యవస్థ స్వతంత్రతపై ప్రభావం ఉండదు
- కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్

న్యాయమూర్తుల నియామకానికి జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటుకు వీలు కల్పించే చరిత్రాత్మక బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే ప్రస్తుతం ఉన్న కొలీజియం వ్యవస్థ రద్దవుతుంది. ఆరుగురు సభ్యులతో కూడిన జ్యుడిషియల్ నియామక జాతీయ కమిషన్ (ఎన్‌జేఏసీ) కొలువుదీరుతుంది. మూజువాణి ఓటుతో జాతీయ జ్యుడిషియల్ నియామకాల బిల్లు-2014 లోక్‌సభ ఆమోదం పొందింది. దీంతోపాటు ప్రతిపాదిత కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించే 99వ రాజ్యాంగ సవరణ బిల్లు ఎటువంటి వ్యతిరేకత లేకుండా ఆమోదం పొందింది.

కమిషన్ సిఫార్సును రాష్ట్రపతి పునఃపరిశీలించాల్సిందిగా వెనక్కు పంపించొచ్చని, ఇలా వెనక్కు వచ్చిన సిఫార్సును కమిషన్.. ఏకాభిప్రాయంతో మళ్లీ పంపిస్తే నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సిందేనని బిల్లులో ఉండగా "ఏకాభిప్రాయ" నిబంధనను కాంగ్రెస్ చర్చలో వ్యతిరేకించింది. ఈ నిబంధనను తొలగిస్తూ అధికారిక సవరణకు పట్టుబట్టింది. ప్రభుత్వం అందుకు అంగీకరించి సవరణ చేయడంతో బిల్లు ఆమోదానికి ఎటువంటి వ్యతిరేకతా వ్యక్తం కాలేదు.

జాతీయ జ్యుడిషియల్ నియామకాల కమిషన్‌కు భారత ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షుడిగా ఉంటారు. ఇద్దరు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు, ఇద్దరు ప్రముఖులతోపాటు న్యాయ శాఖ మంత్రి సభ్యులుగా ఉంటారు. వారిలో ఇద్దరు సభ్యులు ఏ నియామకాన్ని అయినా వీటో చేయవచ్చు. ప్రభుత్వం దానిని పునఃపరిశీలనకు సిఫార్సు చేయవచ్చు.

బిల్లుపై సభలో చర్చ సందర్భంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతిపాదిత చట్టం న్యాయవ్యవస్థ స్వతంత్రతపై ఎటువంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పవిత్రత, స్వతంత్రతను కాపాడుతామని అన్నారు. ఈ సందర్భంగా బిల్లుకు అన్ని పార్టీల మద్దతును కోరారు. ఇప్పటికే అమలులో ఉన్న కొలీజియం వ్యవస్థలో లోపాలున్నాయని, చాలా మంది మంచి న్యాయమూర్తులు సుప్రీంకోర్టు వరకు రాలేకపోయారని చెప్పారు. కొత్తగా ప్రతిపాదించిన చట్టం ప్రకారం..సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల సమయంలో వారి అనుభవం, సామర్థ్యం తదితర అంశాలను పరిగణనలోకి కమిషన్ తీసుకుంటుందని చెప్పారు. కాగా, కమిషన్ నిర్ణయాన్ని ఇద్దరు సభ్యుల "వీటో" అధికారంపై సమర్థించుకుంటూ..ఆ నిబంధన ప్రస్తుతం అమలులో ఉన్న కొలీజియం వ్యవస్థలోనూ భాగంగా ఉందని మంత్రి తెలిపారు.

### రాజ్యసభ పరిశీలనకు బిల్లు

లోక్‌సభలో ఆమోదం పొందిన కొన్ని గంటలలోనే ఎన్‌జేఏసీ బిల్లును రాజ్యసభ పరిశీలనకు పంపారు. న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. బిల్లుపై మాజీ అటార్నీ జనరల్ కె. పరాశరన్ అభిప్రాయాన్ని డిప్యూటీ ఛైర్మన్ పీజే కురియన్ కోరారు.

రోజువారీ జాబితాలో పెట్టకుండా బిల్లును సభలో తొందరపాటుగా ఎందుకు ప్రవేశపెట్టారని కాంగ్రెస్ సభ్యుడు మధుసూదన్ మిస్త్రీ ప్రశ్నించారు. బిల్లును చదివేందుకు కూడా సభ్యులకు సమయం లేదన్నారు. దీనిపై డిప్యూటీ ఛైర్మన్ పీజే కురియన్ స్పందిస్తూ.. సభ్యులు సవరణలు సూచించ దలుచుకుంటే ఆ పని చేయవచ్చని చెప్పారు. రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ..తొందరపాటుగా బిల్లును తీసుకురాలేదని, ఇది 20 ఏళ్లుగా జరిగిన ప్రక్రియ అని తెలిపారు. బిల్లును తీసుకొచ్చే ముందు ప్రభుత్వం విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపిందని చెప్పారు.

### లోక్‌సభలో పదేళ్ల తర్వాత ఓటింగ్‌లో పాల్గొన్న ప్రధాని

లోక్‌సభలో పదేళ్ల తర్వాత ప్రధానమంత్రి ఓటింగ్‌లో పాల్గొన్నారు. కొలీజియం వ్యవస్థను రద్దు చేస్తూ తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణబిల్లుపై ఓటింగ్ నిర్వహించగా నరేంద్రమోడీ ఓటు వేశారు. మోడీకి ముందు ప్రధానిగా పని చేసిన మన్మోహన్‌సింగ్.. రాజ్యసభ సభ్యుడు కావడంతో ఆయన లోక్‌సభలో ఓటు వేయలేదు. మరో విశేషం కూడా చోటు చేసుకుంది. ఓటు వేయడానికి పాత పద్ధతి అయిన చిట్టీలను ఉపయోగించారు. కాంగ్రెస్ సరసన కూర్చోవడానికి విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నందున ఇప్పటి వరకు డివిజన్ సంఖ్యలను కేటాయించకపోవడంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతిని వినియోగించలేకపోయారు. ■

# క్రోనీ కేపిటలిజం ఆర్థిక ప్రగతికి అడ్డంకి

## ఆర్‌బిఐ గవర్నర్ రఘురాం రాజన్

సన్నిహితులకు అధిక ప్రయోజనం కల్పించే విధానం (క్రోనీ కేపిటలిజం) వల్ల దేశ ఆర్థిక ప్రగతి దెబ్బతింటోందని రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) గవర్నర్ రఘురాం రాజన్ తీవ్ర విమర్శ చేశారు. ఈ ధోరణి పారదర్శకతను, పోటీతత్వాన్ని చంపేస్తోంది. స్వేచ్ఛా వాణిజ్యానికి, అవకాశాలకు, ఆర్థిక వృద్ధికి హాని చేస్తోందన్నారు. ప్రముఖ బ్యూరాక్రాట్ "లలిత్ దోషి" పేరిట సోమవారమిక్కడ ఏర్పాటైన ఇరవయ్యో స్మారకోపన్యాస కార్యక్రమంలో రాజన్ పాల్గొని ప్రసంగించారు. రాజకీయ నాయకులకు లంచాలు ఇచ్చి, సంపన్నులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు/నేతలు కుమ్మక్కై భూమి, సహజ వనరులు, స్పెక్ట్రమ్‌ల వంటివి అక్రమంగా పొందుతున్నారని రఘురాం రాజన్ పేర్కొన్నారు. ఇలా లభించిన సొమ్మును ఇటీవలి ఎన్నికల్లో ధారాళంగా వెచ్చించిన నాయకులున్నారని ఆర్‌బీఐ గవర్నర్ వివరించారు. జాతి మొత్తాన్ని సుసంపన్నం చేయాల్సిన వనరులను అక్రమంగా చేజిక్కించుకున్న కొందరే సంపన్నులుగా మారుతున్నారని తెలిపారు. నల్లధనాన్ని దాచుకుంటూ, పన్నులు కూడా చెల్లించరు కనుక భారత్ వంటి వర్ధమాన దేశాల వృద్ధికి అవరోధంగా మారుతున్నారని వెల్లడించారు. పౌర వ్యవస్థలు, సేవలు పటిష్టం అయితేనే ఇలాంటి అక్రమాలు నిరోధించగలం అని తెలిపారు. అందరికీ ఆర్థిక సేవలు అందించే కీలక ప్రయత్నాన్ని ప్రభుత్వం, ఆర్‌బీఐ చేపట్టాయని గుర్తు చేశారు. ప్రభుత్వ రాయితీలకు సంబంధించి నగదు మొత్తాన్ని సంబంధిత లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ చేయాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఇప్పుడు సంక్షేమ పథకాలు, రాయితీ కింద న్యాయంగా తమకు దక్కాల్సిన సొమ్ము కోసం కూడా దళారులు, నాయకులపై పేదలు ఆధారపడుతున్నారని ఆర్‌బీఐ గవర్నర్ గుర్తు చేశారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాకే సొమ్ము జమైతే, నాయకులవైపు చూడాల్సిన దుర్గతి పేదలకు ఉండదని, ఫలితంగా తప్పులను నిలదీసే తత్వం పెరుగుతుందని, ఇది వ్యవస్థలో మార్పులకు దారితీస్తుందని వివరించారు.



ఆర్థిక సంఘటితం అవినీతిని తగ్గిస్తుంది: రానున్న శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటిస్తారని భావిస్తున్న "ఆర్థిక సంఘటిత ఉద్యమం" అవినీతిని తగ్గించగలదని రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. "అది అధ్వాన ప్రజా సేవలకు, అవినీతికి మధ్య ఉన్న లంకెను విడగొట్టగలద"ని చెప్పారు. ఈ ఉద్యమంలో భాగంగా పేదల గుర్తింపు, విశిష్ట బయోమెట్రిక్ గుర్తింపు సృష్టి, బ్యాంకు ఖాతాల ప్రారంభం, ఈ ఖాతాలకు ప్రభుత్వ సబ్సిడీల బదిలీ తదితరాలను చేపడతారు. సబ్సిడీ మొత్తాలను కుటుంబాల్లోని మహిళల ఖాతాలకు బదిలీ చేయడం ఉత్తమమని రాజన్ అభిప్రాయపడ్డారు. పురుషులకు ఇస్తే వారిలో ఆల్కహాలు తాగడానికి, ఇతరత్రా పనులకు వూదేసే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. బడికి వెళ్లే పిల్లల పేరిట, లేదా ఆరోగ్య సంరక్షణ కోసం ఈ నగదును బదిలీ చేయడాన్ని గురించి పరిశీలించాలన్నారు. అయినప్పటికీ నగదును దుర్వినియోగపరుస్తున్నారన్న సమాచారం అందితే ఎలక్ట్రానిక్ కూపన్‌ల రూపంలో కొంత ప్రయోజనాన్ని బదిలీ చేయడం వంటి ప్రత్యామ్నాయాలను గురించి ఆలోచించాలన్నారు. ఈ కూపన్‌లను ఆహారం, విద్య, లేదా ఆరోగ్య సంరక్షణ, తదితర అవసరాలకు వినియోగించనివ్వాలన్నారు. ఆర్థిక సంఘటితం ఉద్యమంలో ఆర్‌బీఐ సమన్వయకర్త పాత్రను పోషించగలదని, ఆర్థిక అవసరాలకు తగ్గట్టు మౌలిక పథకాలను బ్యాంకులు ప్రవేశపెట్టేటట్లు ఆర్‌బీఐ ఒత్తిడి తెస్తుందని రాజన్ చెప్పారు. ■

# హవాలా రాకెట్‌లో బ్యాంకులు!

- బినామీపేర్లతో ఖాతాలు...
- రెండు నెలల్లో రూ.25కోట్లు బదిలీ

హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతున్న హవాలా రాకెట్‌లో పాతబస్తీలోని కొన్ని ప్రైవేటు బ్యాంకులు ఉన్నట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు... ఆదాయపు పన్ను అధికారులు అనుమానిస్తున్నారు. పాతబస్తీలో ఇద్దరు ఏజెంట్ల నుంచి స్వాధీనం చేసుకున్న రూ. 1.10కోట్ల నగదు వ్యవహారంపై మరింత పరిశోధన చేయగా... ఇవి వెలుగులోకి వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సరికొత్తశైలిలో బయటపడ్డ హవాలా నెట్‌వర్క్ మూలాలు ముంబయిలో ఉన్నట్టు గుర్తించారు. వీటి ఆధారంగా హవాలా రాకెట్ లావాదేవీలను అంచనా వేస్తే... హైదరాబాద్‌లో నెలకు రూ. 30కోట్ల నుంచి రూ. 50కోట్ల వరకూ అక్రమంగా బంగారం రవాణా అవుతోందని నిర్ధరణకు వచ్చినట్టు సమాచారం. కేవలం రెండు నెలల వ్యవధిలోనే పాతబస్తీలోని ఒక ప్రైవేటు బ్యాంకు నుంచి ముంబయి జవేరి బజార్‌లోని వేర్వేరు బ్యాంకుల్లో వ్యక్తుల ఖాతాలకు రూ. 25కోట్లు బదిలీ అయ్యింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ వివరాలను ఆదాయపు పన్ను అధికారులకు అందించగా...వారు ఆ బ్యాంకుకు వెళ్లి ఖాతాను సీజ్ చేశారు. హార్డ్‌డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని వివరాలను బ్యాంకు అధికారుల నుంచి సేకరించారు.

**శంషాబాద్ బంగారంపై నిఘా వేస్తే...:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా కిలోల కొద్దీ బంగారం అక్రమంగా నగరంలోకి వస్తోంది. ఈ బంగారాన్ని పాతబస్తీకి తీసుకువచ్చి ఇక్కడి నుంచి హైదరాబాద్‌లోని కొందరు బంగారం వ్యాపారులకు నేరగాళ్లు విక్రయిస్తున్నారు. రూ.లక్షల్లో కస్టమ్స్ సుంకాన్ని, ఆదాయపు పన్నును ఎగవేస్తున్నారు. ఇద్దరు నేరగాళ్లను పట్టుకున్న దక్షిణమండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు... మరికొందరు పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచారు. బేగంబజార్‌లోని రేణుకామాత మల్టిస్టేట్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ద్వారా రూ. 1.10కోట్లు నగదు డ్రా చేసుకుని తీసుకువస్తున్న మోతీ సింగ్ రాజ్‌పుత్, రేణుకామాత బ్యాంక్ మేనేజర్ అనిల్ మండలిక్‌లను వివరాలు అడిగారు. వీరు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా... సోనీ అగర్వాల్ అనే వ్యక్తి నుంచి ఈ డబ్బు తీసుకువస్తున్నామని, ముంబయిలోని జవేరీ బజార్‌కు చెందిన హీరాలాల్ చౌదరి అనే బంగారం వ్యాపారికి పంపుతున్నామంటూ చెప్పారు. ఈ నగదుకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఐటీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును షాహినాయత్‌గంజ్



పోలీసులకు అప్పగించారు. ప్రాథమిక వివరాల మేరకు ముంబయికి చెందిన హీరాలాల్ చౌదరి బంగారం బిస్కెట్లను హైదరాబాద్‌కు పంపుతున్నారని, వాటిని మోతీసింగ్ రాజ్‌పుత్ బంగారం వ్యాపారులకు ఎలాంటి బిల్లులు లేకుండా ఇచ్చి... వారు ఇచ్చిన నగదును ప్రైవేటు బ్యాంకుల ద్వారా పంపుతున్నారు. హీరాలాల్ చౌదరికి నగదును పంపేందుకు రేణుకామాతా బ్యాంక్ ఏకంగా 9 ఖాతాలను తెరిచిందని విశ్వసనీయ సమాచారం. ఇందులో ఫిరోజ్ అనే వ్యక్తి పేరుతో బినామీ ఖాతాను ప్రారంభించి రూ.లక్షల్లో నగదును ఆర్టీజీఎస్(రియల్‌టైం గ్రాస్ సెటిల్‌మెంట్) ద్వారా పంపుతున్నారు.

హైదరాబాద్... ముంబయిలో బినామీ ఖాతాలు...: బంగారం అక్రమ రవాణా వ్యవహారం వెలుగులోకి రాకుండా...ఐటీ, కస్టమ్స్ అధికారులకు అనుమానం రాకుండా హవాలా వ్యాపారులు హైదరాబాద్, ముంబయిలో పదుల సంఖ్యలో బినామీ ఖాతాలు

తెరిచారని పోలీస్ అధికారి తెలిపారు. తాము పట్టుకున్న ఇద్దరు వ్యక్తులు హవాలా నెట్‌వర్క్‌లో కమిషన్ తీసుకునే ఏజెంట్లుగా మాత్రమే వ్యవహరిస్తున్నారంటూ వివరించారు. సోనీ అగర్వాల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని పేర్కొన్నారు. రేణుకామాతా మల్టీస్టేట్ కోఆపరేటివ్ బ్యాంకులో ఫిరోజ్ ఖాతాను పోలీస్ ఉన్నతాధికారులు, ఐటీ అధికారులు పరిశీలించినట్టు తెలిసింది. ముంబయిలో మిత్ర ట్రేడర్స్ సొల్యూషన్స్... సత్యం ట్రేడింగ్ కంపెనీలకు ఒకే రోజు రూ.30లక్షలు పంపినట్టు రికార్డుల్లో ఉంది. ఫిరోజ్ అనే పేరుతో ఎవరు ఖాతా తెరిచారని ప్రశ్నించగా... బ్రాంచి మేనేజర్ అనిల్ మండలిక్ తనకేం తెలీదని చెప్పినట్టు సమాచారం. అనిల్‌కు ముంబయిలో బంధువులు ఉండడంతో వారి వివరాలను కూడా తీసుకున్న అధికారులు, సెల్‌ఫోన్‌లో వీరు మాట్లాడిన వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నారు. రెండు,మూడు రోజుల్లో వీటి ద్వారా మరింత సమాచారం వచ్చే అవకాశం ఉందని పోలీస్, ఐటీ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు సాక్షాత్తూ బ్రాంచ్‌మేనేజర్ పోలీసులకు పట్టుబడడంతో ఈ బ్యాంకుతో లావాదేవీలు నిర్వహిస్తున్న ఐదు ప్రైవేటు బ్యాంకులు బినామీ ఖాతాలను మార్చినట్టు తెలిసింది. వీటి వ్యవహారంపై కూడా పోలీసులు దృష్టి సారిస్తే మరిన్ని నిజాలు వెలుగుచూసే అవకాశాలున్నాయి. ■


## ప్రజా ఉద్యమాలకు బాట

# లోక్‌సత్తా పార్టీ 8వ వార్షికోత్సవం

# లోక్‌సత్తా టైమ్స్ ప్రత్యేక సంచిక

గాంధీ జయంతిని, లోక్‌సత్తా పార్టీ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబరు 1-15 లోక్‌సత్తా టైమ్స్‌ను ప్రత్యేక సంచికగా వెలువరిస్తున్నాం. రెండు రాష్ట్రాలలోని రాజకీయ పరిస్థితులపైన, కీలకమైన ప్రజా సమస్యలపైన నిర్వహించ తలపెట్టిన ప్రజా ఉద్యమాల బాటను ఈ ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తుంది. అవినీతి అంతం, మంచి ప్రమాణాల విద్య వైద్య సేవల కోసం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం, కో-ఆపరేటివ్ సంస్థల విస్తరణ, కఠిన మద్య నియంత్రణ, రైతాంగ సమస్యలు ఇతర కీలక రంగాలపై గణాంకాలు, విశ్లేషణలతో కూడిన వ్యాసాల సంకలనంగా పది కాలాలపాటు అందరూ భద్రపరుచుకోదగిన ప్రత్యేక సంచికగా రూపొందిస్తున్నాం.

100-120 పేజీలతో వెలువడే ఈ ప్రత్యేక సంచికకు మీ మీ విద్య, వైద్య, వ్యాపార, పారిశ్రామిక సహకార సంస్థల ప్రకటనలు ఇచ్చి సహాయ సహకారాలను అందించాల్సిందిగా కోరుతున్నాం.

మీ ప్రకటనలు చెక్కులు, డ్రాఫ్టులు సెప్టెంబర్ 25 తేదీలోగా ఈ క్రింది చిరునామాకు పంపండి.

## ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్ | మల్టీకలర్ |
|---|---|---|
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

### చిరునామా

**లోక్‌సత్తా టైమ్స్:**
407, Tulips Apartments 6-3-655,
Behind Civil Suppliers Office
Somajiguda, Hyderabad-500 082
Phone : 040: 23310288

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

*"లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

# రాజకీయ పార్టీలకు టీవీ ఛానెళ్లు ఉండకూడదు

## - ట్రాయ్ సిఫార్సులు



ప్రసారమాధ్యమ వ్యాపారంలోకి రాజకీయపార్టీల ప్రవేశంపై నిషేధం విధించాలని టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ సిఫార్సు చేసింది. టీవీ ఛానెళ్లు, వార్తాపత్రికల వ్యాపారంలోకి అడుగుపెట్టే కార్పొరేట్ కంపెనీలపైనా పలు ఆంక్షలను సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఒక స్వతంత్ర మాధ్యమ నియంత్రణ సంస్థ అవసరమని కూడా సూచించింది. తద్వారా చెల్లింపు వార్తలు, ప్రైవేటు ఒప్పందాలను నిలువరించి.. అపరాధ రుసుములను విధించడానికి వీలవుతుందని పేర్కొంది. ''మీడియా యాజమాన్యానికి సంబంధించిన సమస్యలు'' పై ట్రాయ్ ఛైర్మన్ రాహుల్ ఖుల్లార్ సిఫార్సులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మీడియా సంస్థకు ఎవరు యజమాని అన్నది చాలా ముఖ్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యేనో, ఎంపీనో టీవీ ఛానెల్‌ను నిర్వహిస్తున్నప్పుడు వాస్తవాలు నిఖార్సుగా వెల్లడవుతాయని ఎలా అనుకోగలం? అని ప్రశ్నించారు. కార్పొరేట్ల యాజమాన్యంపై మాట్లాడుతూ సంపాదకవర్గానికి అవి ఎంతమాత్రం స్వేచ్ఛనిస్తాయో చూడాల్సి ఉందన్నారు. ట్రాయ్ సిఫార్సుల్లోని ప్రధానాంశాలు ఇవీ..

- రాజకీయ పార్టీలు, మత సంస్థలు, కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ నిధులతో నడిచే సంస్థలు..ప్రసార మాధ్యమయం, టీవీ ఛానెళ్ల పంపిణీ రంగాలలోకి ప్రవేశించకుండా నిషేధం విధించాలి.
- ఒక వేళ ఇలాంటి సంస్థలకు ఇప్పటికే అనుమతులు మంజూరు చేసి ఉంటే, వైదొలగే ఐచ్ఛికాన్ని (ఆప్షన్) ఇవ్వాలి.
- పరస్పర ప్రయోజనాల సంఘర్షణ ఇమిడి ఉన్న కారణంగా.. మీడియా వ్యాపారంలోకి కార్పొరేట్ల ప్రవేశంపై ప్రభుత్వం, నియంత్రణ సంస్థలూ తీవ్రంగా పరిగణించాల్సి ఉంది.
- మీడియాను ప్రభుత్వం నియంత్రించరాదు. టీవీ, ప్రింట్ మాధ్యమాల కోసం ఒక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వం వహించాలి. మీడియాతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సభ్యులుగా ఉండాలి. అయితే మీడియాకు చెందని వారికే ప్రాధాన్యం ఇవ్వాలి. మీడియా సంస్థలపై వచ్చే ఆరోపణలపై దర్యాప్తు చేసే, తప్పు చేసినట్లు తేలితే జరిమానాలు విధించే అధికారాలు ఈ నియంత్రణ సంస్థకు ఉండాలి.
- ఎలక్ట్రానిక్, ప్రింట్.. రెండు మీడియాల్లోనూ వాటా ఉండేటట్లయితే అటువంటి వారికి 32శాతం కంటే ఎక్కువ వాటా ఉండకూడదు.
- చెల్లింపు వార్తల విషయంలో కేవలం రాజకీయ నేతలనే కాకుండా మీడియా సంస్థలనూ బాధ్యులను చేయాలి.
- ప్రసార భారతి, ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేయాలి. ప్రసార భారతి కార్యకలాపాల నిర్వహణలో స్వతంత్రత ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- అడ్వటోరియల్స్‌ను ప్రచురించినప్పుడు ఆ విషయాన్ని స్పష్టంగా పేర్కోవాలి. ఆ అంశానికి డబ్బు తీసుకున్నట్లు మందపు అక్షరాలతో ముద్రించాలి. ★

# రైతులకు లక్షన్నర రుణమాఫీ చెల్లిస్తాం

- డ్వాక్రా బృందానికి రూ.లక్ష వరకు లబ్ధి
- రుణ మాఫీపై ఉత్తర్వులు జారీ



**రైతులకు రుణమాఫీలు**
**ముఖ్యమంత్రుల కసరత్తులు - కత్తిరింపులు**

రుణ మాఫీపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.లక్షన్నర, డ్వాక్రా గూపులకు రూ.లక్ష చొప్పున "మాఫీ" ప్రయోజనం చేకూరనుంది. దీనికి సంబంధించిన విధివిధానాలు, బ్యాంకులకు దిశానిర్దేశంతో జీవో 174 జారీ చేసింది. రుణమాఫీకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ, నిబంధనలు వివరించింది. ఈ విషయంలో కోటయ్య కమిటీ సిఫారసులను పరిగణనలోకి తీసుకుంది. దీని ప్రకారం...

ఎవరికి, ఎంత: పంట కోసం రుణం తీసుకున్న ఒక్కో రైతు కుటుంబానికి రూ.1.50 లక్ష వరకు మాఫీ అవుతుంది. అంతకుమించి ఉన్న రుణాన్ని రైతులే చెల్లించాలి. వ్యవసాయం కోసం బంగారంపై తీసుకున్న పంట రుణాలకు కూడా ఇది వర్తిస్తుంది. ప్రతి స్వయం సహాయక సంఘానికి గరిష్ఠంగా రూ.లక్ష రుణం మాఫీ అవుతుంది. 2013 డిసెంబర్ 31 వరకు విపత్తుల వల్ల నష్టపోయిన రైతులు తీసుకున్న పంట రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చారు. ఇలాంటి రైతులు ఈ ఏడాది మార్చి 31 వరకు ఉన్న బకాయిలో రూ.లక్షన్నర రుణం మాఫీ అవుతుంది. రైతు మిత్ర, జాయింట్ లైబిలిటీ బృందాలకు చెందిన సభ్యులు, కిసాన్ క్రెడిట్‌కార్డు ఉన్న వారికి కూడా పథకం వర్తిస్తుంది.

**ఎవరికి వర్తించదు:** ఉద్యానవన పంటల కోసం తీసుకున్న స్వల్పకాలిక రుణాలు, చేపలు దాని అనుబంధ కార్యకలాపాల కోసం, కోళ్ల పెంపకం, పాడి తదితరాల కోసం తీసుకున్న రుణాలకు రుణమాఫీ వర్తించదు. అలాగే, మార్కెట్ యార్డుల్లో నిల్వ చేసిన ధాన్యంపై రుణం తీసుకున్నా, ఎరువుల కోసం రుణం తీసుకున్నా మాఫీ వర్తించదు.

**ప్రాధాన్యం ఎవరికి?**

మొదట పంటరుణాలకు, తర్వాత దీర్ఘకాలికంగా మారిన పంట రుణాలకు, సాగు కోసం బంగారంపై తీసుకున్న రుణానికి మాఫీ వర్తిస్తుంది. మొత్తంగా ఈ రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య వస్తే దాన్ని ప్రభుత్వం పరిష్కరిస్తుంది.

**రైతు కుటుంబం అంటే..**

వ్యవసాయం చేసుకునే రైతు, జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడే పిల్లలను కుటుంబంగా పరిగణిస్తారు. వీరిని గుర్తించేందుకు ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డులను



ఆధారంగా చేసుకుంటారు. అర్హులను గుర్తించేందుకు ఆధార్, పట్టాదార్ పాస్‌పుస్తకం, రేషన్ కార్డు, రుణ అర్హత ఉన్న కౌలుదారుడు పొందిన గుర్తింపు కార్డులను పరిశీలించి, డేటా సేకరిస్తారు. వీటిని జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు.

**జిల్లా అధికారుల పాత్ర..**

రుణమాఫీ విషయంలో అనర్హులను ఏరివేసి, అర్హులకే పథకం వర్తించే బాధ్యత ప్రధానంగా జిల్లా అధికారులదేనని ప్రభుత్వం పేర్కొంది. కలెక్టర్లు ఆయా బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సమావేశాలు నిర్వహించి అర్హుల జాబితా తీసుకోవాలి. దీనికి బ్యాంకులు సహకరించాలి. బ్యాంకు బ్రాంచ్ మేనేజరు పాత్ర..

బ్రాంచ్ మేనేజరు ప్రతి అర్హుడైన రైతుకు బ్యాంకు ఖాతా తెరిచి, అతనికి ఎంత రుణమాఫీ వర్తిస్తుందో అందులో నమోదు చేయాలి. ప్రభుత్వం మాఫీకి సంబంధించిన డబ్బును ఇచ్చినపుడు, ఆ మొత్తాన్ని అతని ఖాతాలో జమ చేయాలి. ఒకవేళ రైతు ఒక బ్యాంకుకన్నా ఎక్కువ బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే, ఒరిజనల్ పట్టా పుస్తకం ఏ బ్యాంకులో అయితే ఇస్తారో, ఆ రుణానికే ప్రాధాన్యం ఇవ్వాలి.

**ఇవీ నిబంధనలు...**

- పట్టాదారుడు, కౌలుదారుడు (రుణ అర్హత కార్డు ఉన్న) ఒకే సర్వే నంబరు భూమిపై రుణం తీసుకుని ఉంటే... కౌలుదారుడి రుణానికే మాఫీ వర్తిస్తుంది.
- కంపెనీలు, సంస్థలు, రిజిస్టర్ సొసైటీలు, ట్రస్టులు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు, భాగస్వామ్య సంస్థల నుంచి తీసుకున్న రుణాలను పరిగణనలోకి తీసుకోరు.
- ఒక సర్వే నంబరులో భూమిలో పంట సాగు చేసుకుంటున్న రైతు కుటుంబంలో ఎంతమంది రుణం తీసుకున్నా... అందరినీ ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు. మొత్తంగా రూ.లక్షన్నరే మాఫీ చేస్తారు.
- వేర్వేరు సర్వే నంబర్లలోని తమ భూములను, వేర్వేరు బ్యాంకుల వద్ద తనఖా పెట్టి రుణం తీసుకుంటే.. దామాషా పద్ధతిలో రుణమాఫీ చేస్తారు. అది కూడా రూ.లక్షన్నరకు మించదు.
- రుణమాఫీ అర్హత ఉన్న రైతులు ఇప్పటికే తమ బకాయి చెల్లించి ఉంటే.. ప్రభుత్వం ఇచ్చే లబ్ధిని అతని ఖాతాకు జమ చేస్తారు.
- మాఫీ పొందిన రైతుకు బీమా ప్రయోజనం (సొమ్ము) వస్తే... అది ప్రభుత్వానికి చెందుతుంది. ఏ రైతు పేర యినా జాబితాలో లేకున్నా, రుణం సరిగ్గా లెక్కించలేదని భావించినా సంబంధిత బ్యాంకు ద్వారా ఫిర్యాదుల కమిటీకి 30 రోజుల్లో తెలియచేయవచ్చు. మాఫీ పొందిన రైతులు కొత్తరుణాలకు అర్హులు. ■



# రైతులకు రుణమాఫీలు మేమే చెల్లిస్తాం..



- మార్గదర్శకాలు విడుదల చేస్తూ జీవో
- మాట నెరవేర్చిన సీఎం కేసీఆర్
- నెలలోపే మండల బ్యాంకర్ల సమావేశం
- రుణం మొత్తాన్ని నివేదించనున్న బ్యాంకర్లు
- బ్యాంకులకు రీయింబర్స్ చేయనున్న ప్రభుత్వం

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నెరవేర్చారు. ఈ ఏడాది మార్చి 31వరకూ రైతులు తీసుకున్న లక్షలోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకుల నుంచి రాష్ట్ర రైతాంగం ఈ ఏడాది మార్చి 31 వరకు తీసుకున్న రుణాలలో లక్ష రూపాయల మొత్తాలను తానే భరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మొత్తాన్ని బ్యాంకులకు రీయింబర్స్ చేయనుంది. వెంటనే రైతులకు కొత్త రుణాలను అందించాలని కూడా బ్యాంకులను కోరింది. అర్హులైన రైతులందరి జాబితాలను రూపొందించి రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తున్నందున వారందరికీ ఈ ఖరీఫ్ సీజన్‌లోనే ప్రయోజనం కలుగనుంది.

**రైతులకు రుణమాఫీలు**
**ముఖ్యమంత్రుల కసరత్తులు - కత్తిరింపులు**

రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య విడుదల చేశారు. రైతులు తీసుకున్న రుణాలు, వడ్డీలు కలుపుకొని లక్ష రూపాయలకు మించకుండా అర్హులైన వారందరికీ రుణ మాఫీ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అర్హులైన రైతుల జాబితాను రూపొందించే విధివిధానాలకు సంబంధించిన ఫార్మాట్‌లను కూడా జీవోలోనే పొందుపర్చారు. వాటిని బ్యాంకు అధికారులకు అందించాలని కూడా ఆదేశించారు. రుణమాఫీ ప్రక్రియలో కీలకమైన మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం నెలలోపే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

### బ్యాంకులకు ప్రభుత్వం ఇలా చెల్లిస్తుంది..

మాఫీ చేసిన మేరకు రుణ మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించే విధానాన్ని కూడా జీవోలో పొందుపర్చారు. గ్రామాలవారీగా, జిల్లాలవారీగా అర్హులైన రైతుల జాబితా తయారుచేసిన తర్వాత జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమవుతుంది. మాఫీ అయ్యే మొత్తం రుణం ఎంతో లెక్క తీస్తుంది. వివిధ జిల్లాల రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మొత్తాన్ని వర్తింపజేసి.. సదరు నిధులను బ్యాంకులు ప్రభుత్వం నుంచి క్లెయిమ్ చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తాన్ని బ్యాంకులకు రీయింబర్స్ చేస్తుంది. ఆ తర్వాత జీవోలో పేర్కొన్న ప్రొఫార్మా ప్రకారం రైతులకు రుణ మాఫీ సర్టిఫికెట్‌ను ప్రభుత్వం అందిస్తుంది.

### నెల రోజుల్లోపే మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం

మండల స్థాయిలో బ్యాంకర్ల కమిటీ సమావేశం నెలలోపే జరగాలని కూడా ఈ జీవోలో ప్రభుత్వం నిర్దేశించింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత ఆడిటింగ్ చేస్తారు. రిజర్వ్ బ్యాంకు, నాబార్డు నిర్దేశాలకు లోబడి ఈ ఆడిటింగ్ ఉంటుంది.

అర్హులైన రైతుల జాబితా తయారుచేయడంలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి బ్యాంకు లేదా రుణం ఇచ్చిన సంస్థలకే ఉంటుందని కూడా జీవోలో స్పష్టం చేశారు. ఈ మేరకు రూపొందించిన ప్రతి డాక్యుమెంట్ లేదా జాబితా లేదా జారీచేసిన ధ్రువీకరణ పత్రాలపై ఆయా బ్యాంకు అధికారుల సంతకం తప్పని సరని పేర్కొన్నారు. ఈ వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించేందుకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు వచ్చిన వినతి పత్రాలను కూడా 30 రోజులలోగా పరిష్కరించాల్సి ఉంటుంది. దీనిపై ప్రత్యేకంగా ఆదేశాలు కూడా వెలువడనున్నాయి.

**రుణమాఫీతో కొత్త రుణాలకు అవకాశం**

తెలంగాణ రాష్ట్ర స్థూల ఆదాయంలో 14% వ్యవసాయరంగం నుంచే అందుతుంది. గ్రామీణ ప్రాంతంలో 50% జనాభా ప్రత్యక్షంగా లేక పరోక్షంగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. జీఎస్‌బీపీలో వ్యవసాయరంగం వాటా తక్కువగా ఉన్నప్పటికీ అధిక జనాభాకు ఈ రంగంలో ఉపాధి లభిస్తుందని జీవోలో ప్రస్తావించారు. కరువు పరిస్థితులు, తక్కువ ఉత్పాదకత తదితర కారణాల వల్ల రైతాంగం ఇబ్బందులకు గురవుతున్నదని, ఈ పరిస్థితిని గుర్తించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రైతులకు రుణ మాఫీని చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వల్ల రైతాంగానికి కొత్తగా వ్యవసాయ పెట్టుబడులు లభించే అవకాశముందని వివరించారు. రుణమాఫీ పథకం రైతులు సంస్థాగతంగా అంటే బ్యాంకులు, సహకార సంఘాలు, రూరల్ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలకే వర్తిస్తుందని, వారు తీసుకున్న ఇతరత్రా రుణాలకు వర్తించదని జీవోలో పేర్కొన్నారు. రైతులు వాణిజ్య బ్యాంకులు, సహకార పరపతి సంఘాలు, ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల నుంచి స్వల్పకాలిక, పంట రుణాలు, బంగారం తాకట్టు రుణాలు తీసుకుంటారని, వాటి నుంచి రైతులు తీసుకున్న లక్షలోపు రుణాలకు మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తున్నట్లు జీవోలో ప్రతిపాదించారు. భార్య, భర్త, వారిపై ఆధారపడిన పిల్లలను ఒక కుటుంబంగా పరిగణిస్తారు. కుటుంబ సభ్యులు వేర్వేరు బ్యాంకుల్లో తలాకాస్త వ్యవసాయ రుణం తీసుకుంటే.. అవి లక్షలోపు ఉంటే వాటన్నింటినీ మాఫీ చేస్తారు. 2014 మార్చి 31 వరకు తీసుకున్న రుణం (వడ్డీ కూడా కలిపి)కు ఈ పథకం వర్తిస్తుంది. వ్యవసాయ ఉత్పత్తిని తనఖాపెట్టి తీసుకున్న రుణం ఈ పథకం పరిధిలోకి రాదు. రైటాఫ్ లోన్స్, ఇప్పటికే క్లోజ్ అయిన రుణ ఖాతాలు కూడా ఈ పథకంలో చేరవు. అలాంటి రైతులకు రుణమాఫీ పథకం వర్తించదని జీవో స్పష్టం చేసింది.

**ఇవే మార్గదర్శకాలు:**

1) రైతులకు రుణాలు అందించిన సంస్థ లేదా బ్యాంకు శాఖ ఒక్కో రైతువారీగా, గ్రామంవారీగా జాబితా తయారు చేస్తుంది. 2014 మార్చి 31 వరకు రైతులు తీసుకున్న పంట రుణాలను నిర్దిష్ట ఫార్మాట్‌లో పొందుపరుస్తారు.

2) అదేవిధంగా బంగారం తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను కూడా నిర్దిష్ట ఫార్మాట్‌లో నమోదు చేస్తారు.

3) ఈ రెండు ఫార్మాట్‌లను ఆయా బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు పరిశీలించి లక్ష రూపాయలలోపు రుణాలు తీసుకున్న వారి జాబితాను మరో ఫార్మాట్‌లో క్రోడీకరిస్తారు. ఈ మూడు విధాలుగా రూపొందించిన ఫార్మాట్‌లను బ్యాంకు మేనేజర్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్లకు, జిల్లా కలెక్టర్లకు పంపిస్తారు.

4) కొందరు రైతులు ఒకటికంటే ఎక్కువ బ్యాంకుల్లో లక్ష రూపాయలపైబడి పంట రుణాలు లేదా బంగారంపై రుణాలు తీసుకొని ఉంటారు. ఈ మేరకు డూప్లికేషన్‌ను తొలగించి లక్ష రూపాయలలోపు రుణాలు తీసుకున్న రైతు కుటుంబాన్ని ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు మండల స్థాయిలో బ్యాంకర్లు సమావేశమవుతారు. జాయింట్ మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ ఈ జాబితాలను తమ సమావేశంలో పెడతారు. వాణిజ్య బ్యాంకులతోపాటు గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకుల అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. మండల తహశీల్దారు కూడా ఈ జాబితాలను పరిశీలిస్తారు. గ్రామం వారీగా అర్హులైన రైతుల తుది జాబితాను ఇక్కడ రూపొందిస్తారు. ఈ మేరకు మరో ఫార్మాట్‌లో రైతుల జాబితా రూపొందుతుంది. బ్యాంకు అధికారుల ఆమోద ముద్రతో ఈ జాబితాను లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా కలెక్టర్లకు పంపిస్తారు.

5) జిల్లాస్థాయి సమావేశం ఆ తర్వాత జరుగుతుంది. దీంతో జిల్లాల్లో బ్యాంకుల వారీగా, రైతుల వారీగా అర్హులైన వారి జాబితాను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి పంపిస్తారు. ఆ తర్వాత రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ తిరిగి బ్యాంకుల వారీగా రైతుల వారీగా అర్హులైన రైతులకు చెల్లించాల్సిన మొత్తం వివరాలను, ప్రభుత్వం మంజూరు చేయాల్సిన మొత్తాన్ని నిర్ణయిస్తుంది. ■

# తెలంగాణ రాష్ట్రం- సరికొత్త పంథా

ఏ ప్రభుత్వమైనా ఒక పథకాన్ని అమలు చేసినపుడు ఆ ఫలాలు కిందిస్థాయి లబ్ధిదారుడికి చేరాలి. ఇది జరగాలంటే ప్రజల్లో ఆ పథకంపై సంపూర్ణ అవగాహన రావాలి. ఇందుకు ప్రజాప్రతినిధులు అనుసంధానకర్తలుగా వ్యవహరించాలి. ఇవన్నీ జరిగితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా నిరుపేదల బతుకుల్లో వెలుగు నిండుతుంది. కొత్త రాష్ట్రం.. సరికొత్త పంథా నినాదంతో 70 రోజుల కిందట కొలువుదీరిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసింది. పంద్రాగస్టు పర్వదినాన వీటిని పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. ఈ నేపథ్యంలో పథకాలు విజయవంతం కావడంతో పాటు ప్రభుత్వం ఏం చేస్తుందనే దానిపై ప్రజల్లో సంపూర్ణ అవగాహన తీసుకురావడంపై సర్కారు దృష్టిసారించింది. ప్రభుత్వపరంగా ప్రచారం నిర్వహించనున్నా.. నిత్యం ప్రజల్లో ఉండే పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు వీటిని జనంలోకి తీసుకుపోతే మంచి ఫలితాలు వస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ఆశిస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే అవగాహన పెంచుకోవాల్సిన పార్టీ ప్రజాప్రతినిధులు ఆ స్థాయిలో చొరవ చూపకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో ఎంపీలు, ఎమ్మెల్యేలకు తొలుత ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

**కోటలు దాటే పలుకులు**
**గడపలు దాటని చేతలు**

రుణమాఫీ మొదలు తెలంగాణ ఉద్యమంలో అసువులుబాసిన అమరుల కుటుంబాలను ఆదుకునే ప్రక్రియకు ముఖ్యమంత్రి ఇప్పటికే శ్రీకారం చుట్టారు. రెండు దఫాల మంత్రివర్గం సమావేశంలోనూ మునుపెన్నడూలేని రీతిలో భారీ ఎజెండాకు ఆమోదం తెలిపారు. తెలంగాణ స్వయంపాలన ఇప్పుడే మొదలైనందున పునాది బలంగా, పారదర్శకంగా ఉండేందుకు పలు విధానపరమైన నిర్ణయాలు కూడా తీసుకున్నారు. వీటిని ప్రజల చెంతకు తీసుకుపోయి, వారిలో అవగాహన కల్పించాలని పార్టీ ప్రజాప్రతినిధులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో 25 అంశాలతో కూడుకున్న ప్రతులను పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు పంపిణీ చేస్తున్నారు. పథకం, హామీ అమలు, సమైక్య రాష్ట్రంలో వివక్షకు గురై, ప్రస్తుతం పరిష్కారం పొందినవి.. ఇలా పలు అంశాలు ఉన్నాయి. వీటిని ఏ రీతిన ప్రజల్లోకి తీసుకుపోవాలో కూడా అందులో వివరించారు.



**ఆ వివరాలు ఇలా ఉన్నాయి..**

**రైతుల పంట రుణాలు మాఫీ :** తెలంగాణ రైతాంగం సరిగా పంటలు పండక, పండిన పంటకు గిట్టుబాటు ధరలేక అనేక అవస్థలు పడుతున్నారు. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల రుణభారాన్ని పంచుకోవడం బాధ్యతగా భావించిన ప్రభుత్వం 40 లక్షల మందికి ఊరట కలిగేలా రూ.18వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసింది.

**ఇన్‌పుట్ సబ్సిడీ :**

ఉమ్మడి రాష్ట్రంలో 2009 నుంచి తెలంగాణ ప్రాంతంలో అనేకరకాల ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయి. కానీ నాటి సర్కారు కేవలం సీమాంధ్ర ప్రాంత రైతులను ఆదుకుంటూ, తెలంగాణ రైతాంగాన్ని విస్మరించింది. ఈ నేపథ్యంలో 2009 నుంచి 2014 వరకు వివిధ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు రూ.480.58 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని అందించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. నేరుగా ఆ మొత్తాలు రైతుల ఖాతాలోకే వెళ్లనున్నాయి.

**దళితులకు మూడెకరాల భూ పంపిణీ:**

దళితులకు భూ పంపిణీ పథకం 30 ఏండ్లుగా ఉన్నా.. నేటికీ గ్రామాల్లో దళిత కుటుంబాలు పస్తులుండే పరిస్థితి. ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమిని అందించడంతో పాటు బోరు, కరెంటు మోటరు ఏర్పాటు చేసి, ఏడాది వ్యవసాయానికి అయ్యే ఖర్చును సైతం భరించేందుకు నిర్ణయించింది. దీనిని పకడ్బందీగా అమలు చేసేందుకే ముఖ్యమంత్రి ఎస్సీ అభివృద్ధి శాఖను తన వద్దనే ఉంచుకున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ: ఏళ్ల తరబడి వెట్టిచాకిరీ చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామంటూ టీఆర్‌ఎస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దానిని నెరవేర్చేందుకు రాష్ట్రంలోని 22వేలకు పైగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

**అమరవీరుల కుటుంబాలకు చేయూత :**

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం 1969 నుంచి 2014 వరకు ఎందరో తమ ప్రాణాలు త్యాగం చేశారు. వారి త్యాగాలను గుర్తించి అమరవీరుల కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థిక సాయం, అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయాధారిత కుటుంబమైతే భూమి, పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి ముఖ్యమంత్రి సాయం అందించి ఆ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

**ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత :**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, న్యాయవాదులు.. ఇలా అనేక రంగాల వారు శాంతియుతంగా ఉద్యమించారు. అయినప్పటికీ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై అక్రమ కేసులు బనాయించి, నిర్బంధించాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన దరిమిలా ఆ కేసులన్నింటినీ ఎత్తివేసింది.

**ఉద్యోగులకు తెలంగాణ ఇంక్రిమెంట్ :**

సకల జనుల సమ్మెతో తెలంగాణ ఉద్యమంలోనే అద్భుత పోరాటపటిమ ప్రదర్శించిన ఉద్యోగులను కడుపులో పెట్టుకుని చూసుకుంటామని మొదటి నుంచి కేసీఆర్ చెబుతూ వస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన వెంటనే ప్రత్యేకంగా తెలంగాణ ఇంక్రిమెంట్ ఇస్తామని కూడా ప్రకటించారు. ఆ మాటకు కట్టుబడి ఇంక్రిమెంట్ ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేశారు.

**గల్ఫ్ బాధితులకు ప్యాకేజీ :**

సొంత ఊర్లో ఉపాధి లేక కుటుంబ పోషణకు గల్ఫ్ దేశాలకు వెళ్లిన తెలంగాణ బిడ్డలు అక్కడ ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గల్ఫ్ బాధితులను ఏ ప్రభుత్వమూ ఆదుకున్నది లేదు. ఈ నేపథ్యంలో వారి కోసం కేరళ తరహాలో ప్రత్యేక ప్యాకేజీని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**సేఫ్ అండ్ స్మార్ట్ సిటీగా హైదరాబాద్ :**

తెలంగాణ గుండెకాయ అయిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే రూ.350 కోట్లతో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖకు కొత్త వాహనాలు, పరికరాలు ఇచ్చేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. వైఫై నగరంగా తీర్చిదిద్దడం, పారిశ్రామికరంగానికి పెద్ద ఎత్తున చేయూతనివ్వడంతోపాటు శాశ్వతంగా ఐటీ ఇంక్యుబేటర్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది.

**సింగిల్ విండో పారిశ్రామిక విధానం :**

తెలంగాణ ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా దేశంలో ఎక్కడాలేని విధంగా సింగిల్ విండో విధానం అమలుకు నిర్ణయించింది. దీని ద్వారా పారిశ్రామికవేత్తలు అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. అవినీతికి తావుండదు.

**విశ్వనగరంగా హైదరాబాద్ :**

రానున్న రోజుల్లో రెండు కోట్ల వరకు జనాభా చేరుకునే హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ఐటీఐఆర్ ప్రాజెక్టును పక్కాగా అమలు చేస్తూ, భవిష్యత్తులో అన్నిరకాల మౌలిక వసతులను తీర్చేలా మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించేందుకు కన్సల్టెన్సీని నియమించుకోవాలని నిర్ణయించింది.

**ముస్లింలకు 12% రిజర్వేషన్ :**

జనాభా నిష్పత్తిలో అవకాశాలు కల్పించేందుకు ముస్లింలకు 12% రిజర్వేషన్ కల్పించాలనేది ప్రభుత్వ నిర్ణయం. ఎన్నికల్లో కేసీఆర్ ఈ హామీ ఇవ్వడమే కాకుండా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలుకు కమిషన్ కూడా వేశారు. ముస్లింల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్ల బడ్జెట్‌ను కేటాయించేందుకూ అంగీకరించారు.

**గ్రామపంచాయతీలుగా గిరిజన తండాలు :**

గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని ఎన్నో ఏళ్లుగా గిరిజనులు పోరాడుతున్నారు. వారి ఆశ నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి దృఢ నిశ్చయంతో ఉన్నారు.

**ఆటోలు, ట్రాక్టర్లపై పన్ను రద్దు :**

నిరుపేద, మధ్య తరగతి నిరుద్యోగ యువకులు ఉపాధి కోసం ఆటోలు నడుపుతున్నారు. వారి రోజువారీ సంపాదన కుటుంబ పోషణకు కూడా సరిపోని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాలను ఆదుకునేందుకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే ఆటో రిక్షాలపై రవాణా పన్ను సీఎం రద్దు చేశారు. వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్లపై కూడా రవాణా పన్ను మినహాయించారు.

**పింఛన్ల పెంపు :**

వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చే పింఛన్లు సరిపోవడంలేదని, వాటిని పెంచాలని గతంలోనే టీఆర్ఎస్ అప్పటి ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. తాము అధికారంలోకి వస్తే పెంచుతామని హామీ ఇచ్చింది. ఆ హామీని నెరవేర్చేందుకు పింఛన్ల పెంపును త్వరలో అమలు చేయనున్నారు.

**కళ్యాణలక్ష్మి :**

ఆడపిల్లకు పెళ్లి చేయడానికి నిరుపేదలు అష్టకష్టాలు పడుతున్నారు. లాంఛనాల పేరుతో అప్పుల్లో కూరుకుపోతున్నారు. వారిని ఆదుకునేందుకు ముందుకొచ్చిన ప్రభుత్వం.. తన ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకున్నా.. ప్రతి దళిత, గిరిజన ఆడపిల్ల పెళ్లికి రూ.50వేల ఆర్థిక సాయం చేసేందుకు కళ్యాణలక్ష్మి పేరుతో పథకం తీసుకువచ్చింది.

**విద్యార్థుల కోసం ఫాస్ట్ :**

ఆర్థిక స్థోమతలేక చదువుకు దూరం అవుతున్న తెలంగాణ నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఫాస్ట్ పథకాన్ని రూపొందించింది. వృత్తి విద్య, ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల ఆర్థిక భారాన్ని ఈ పథకం కింద ప్రభుత్వమే భరిస్తుంది.

**హైదరాబాద్‌లో కల్లు దుకాణాల పునరుద్ధరణ :**

లిక్కర్ మాఫియా ఒత్తిళ్లకు తలొగ్గి గత ప్రభుత్వాలు కల్లుగీత కార్మికుల నడ్డివిరిచేలా హైదరాబాద్‌లో కల్లు దుకాణాలపై నిషేధం విధించారు. ఎన్నిసార్లు ఆందోళన చేసినా పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల హామీ ప్రకారం ప్రభుత్వం హైదరాబాద్‌లో కల్లు దుకాణాలను పునరుద్ధరించేందుకు నిర్ణయించింది. దసరా నుంచి ఇది అమలులోకి కూడా రానుంది.

**ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు :**

గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించే ఆర్ఎంపీ, పీఎంపీలు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారు. వీరి గౌరవం పెంచడంతోపాటు ప్రజలకు నకిలీ వైద్యుల బెడద తప్పించేందుకు వీరికి శిక్షణ ఇచ్చి, ధ్రువపత్రాలను జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

**క్రీడలు, క్రీడాకారులకు ప్రోత్సాహం :**

రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ సమగ్ర క్రీడా విధానాన్ని రూపొందిస్తున్నది. అంతర్జాతీయ క్రీడల్లో పాల్గనే వారికి రూ.3లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజక, కాంస్య పతకాలు సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే దానిని అమలులోకి కూడా తెచ్చింది.

ఎవరెస్టు విజేతలకు నగదు ప్రోత్సాహం: ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన గిరిజన, దళిత బిడ్డలు పూర్ణ, ఆనంద్‌లకు చెరో రూ.25 లక్షల నగదు ప్రోత్సాహకం అందించింది.

**మన ఊరు - మన ప్రణాళిక :**

రాజధాని హైదరాబాద్‌లో కూర్చుని గ్రామాల భవిష్యత్తును నిర్దేశించడం కాకుండా... క్షేత్రస్థాయిలోనే అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలు, సమస్యల పరిష్కారానికి సూచనలు రావాలనేది ముఖ్యమంత్రి అభిప్రాయం. ఈ నేపథ్యంలో వినూత్నంగా మన ఊరు – మన ప్రణాళిక పేరిట గ్రామాల్లోనే ప్రతిపాదనలు సిద్ధమైతే అందుకు అనుగుణంగా నిధులు మంజూరయ్యే విధానానికి శ్రీకారం చుట్టారు.

**తెలంగాణకు హరితహారం :**

తెలంగాణలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 210 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించింది. దీని ప్రకారం ప్రతి నియోజకవర్గంలో 40 లక్షల మొక్కలు నాటనున్నారు.

**రాష్ట్రస్థాయి సలహా మండలి :**

వివిధ రంగాలకు చెందిన మేధావులు, నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు తీసుకునేందుకు రాష్ట్రస్థాయిలో సలహా మండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అనుభవజ్ఞుల సూచనలతో పాలన కొనసాగిస్తున్నది.

**సమగ్ర సామాజిక, ఆర్థిక సర్వే :**

ప్రభుత్వంవద్ద సరైన లెక్కలు లేకపోవడం వల్ల పథకాలన్నీ దుర్వినియోగమవుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకేరోజు రాష్ట్రంలోని అన్ని కుటుంబాల స్థితిగతులు, ఆర్థిక, సామాజిక వివరాలను సేకరించే సమగ్ర సర్వేకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈనెల 19న దీనిని చేపట్టేందుకు ఆరోజు సెలవు దినంగా కూడా ప్రకటించింది.

**పవర్‌లూమ్ కార్మికులకు రుణాలు మాఫీ :**

దుర్భర పరిస్థితుల్లో బతుకుతున్న కులవృత్తిదారులు, పవర్‌లూమ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం వారికి ఉన్న రూ.లక్ష వరకు రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించింది. ■

# సిలికాన్ కారిడార్, డిజిటల్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

**- స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం చంద్రబాబు**

- కరవురహిత ప్రాంతంగా రాయలసీమ
- పొరుగు రాష్ట్రాలతో సుహృద్భావం
- మరికొన్ని వర్గాల రుణాలు మాఫీ
- రైతు ప్రభుత్వం మాది
- శాంతి భద్రతలతోనే అభివృద్ధి
- మౌలిక సౌకర్యాలతో ప్రగతి

ఆంధ్రప్రదేశ్‌ను సిలికాన్ కారిడార్‌గా, డిజిటల్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, రాబోయే అయిదేళ్లలో అయిదు లక్షల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. రాష్ట్రం రెండుగా విడిపోయినా మనది ఒక్కటే జాతి అని, ఏ ప్రాంతంలోని తెలుగువారు ఏ రకమైన వివక్షకీ గురి కాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. శుక్రవారం కర్నూలు నగరంలో నిర్వహించిన 68వ స్వాతంత్ర్య దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. విభజన కారణంగా తలెత్తిన సమస్యలను రెండు రాష్ట్రాలు పరిష్కరించుకోవాలని, లేకుంటే కేంద్రమే ఆ బాధ్యత తీసుకొంటుందని తెలిపారు. అక్కడా కుదరకపోతే న్యాయస్థానాలకు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. రాజకీయ లాభాల కోసం చేసిన రాష్ట్ర విభజన దుష్ఫలితాల నుంచి కోలుకొనేందుకు ప్రజలందరూ కార్యదీక్ష పెంపొందించుకోవాలని కోరారు. కొత్త రాజధాని ఎక్కడో చెప్పకుండా విభజించారని, ఇప్పుడు రాజధాని కోసం 13 జిల్లాల మధ్య ఇంకో చిచ్చుపెట్టాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలన్నారు. మొదటి నుంచీ తెలుగువారిపై కక్ష సాధింపుతో వ్యవహరించిన కాంగ్రెస్‌ను రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేశారని చెప్పారు. అభివృద్ధి ఒకేచోట కేంద్రీకృతం కాకుండా అన్ని ప్రాంతాలకీ సమ ప్రాధాన్యమివ్వడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "ఇప్పుడున్న పరిస్థితుల్లో మనకు కావల్సింది ఆత్మనిబ్బరం. ఎక్కడెక్కడికో వెళ్లి అక్కడ అభివృద్ధి చేసి, ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించిన మనం మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోలేమా"? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో అన్ని రంగాలను అభివృద్ధి చేయాలన్నదే తమ ఆకాంక్ష అని చంద్రబాబు అన్నారు.

> **కోటలు దాటే పలుకులు గడపలు దాటని చేతలు**

సుదీర్ఘంగా సాగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగంలోని ముఖ్యాంశాలు క్లుప్తంగా....

**కేసుల ఎత్తివేత:** సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గన్నవారిపై ఉన్న కేసులను ఎత్తివేస్తున్నాం. ఇప్పటికే 106 కేసులు ఎత్తివేశాం.

**శ్వేతపత్రాలు:** గత పదేళ్లలో జరిగిన అవినీతిని తెలిపేందుకే శ్వేతపత్రాలు విడుదల చేశామే తప్ప, అప్పటి పాలకుల్ని విమర్శిస్తూ కాలయాపన చేయడానికి కాదు.

**రుణమాఫీ:** రిజర్వు బ్యాంకు సహకరించకపోయినా రైతుల రుణాలు మాఫీ చేశాం. మాది రైతు ప్రభుత్వమని గర్వంగా చెప్పగలను.

- ఎస్సీ, ఎస్టీ, చేతి వృత్తుల వారి రుణాలు కూడా మాఫీ చేయాలని ఆలోచిస్తున్నాం.

**సెప్టెంబరు నుంచి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏకగవాక్ష విధానం ద్వారా అనుమతులు. ఇందుకోసం ప్రత్యేక సీఈవోల నియామకం.

**వచ్చే నెల నుంచి ఆరోగ్య బీమా అమలు.** రూ.2 లక్షల బీమాతో ప్రభుత్వఉద్యోగులకీ, జర్నలిస్టులకీ హెల్త్ కార్డులు.

**అక్టోబరు రెండు నుంచి:** - అక్టోబర్ 2 నుంచి గృహాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు నిరంతరాయంగా్మ వ్యవసాయానికి రోజుకి తొమ్మిది గంటలపాటు విద్యుత్ అందిస్తాం.

- ఎన్టీఆర్‌క్యాంటీన్‌లు ప్రారంభించి రూ. 5కే భోజనం ఇస్తాం.
- పెంచిన పింఛన్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ చేస్తాం.
- ఎన్టీఆర్ సుజల పథకం కింద రూ. 2కే 20 లీటర్ల మంచినీరు సరఫరా

**జిల్లాకో సైబరాబాద్:** జిల్లాకో సైబరాబాద్, విశాఖపట్నంలో

మెగా ఐటీ హబ్, అనంతపురం, తిరుపతి, విజయవాడ, కాకినాడల్లో ఐటీ హబ్స్ ఏర్పాటు చేస్తాం. హార్డ్‌వేర్ రంగాన్నీ ప్రోత్సాహిస్తాం.

**ఏటా డీఎస్సీ:** రూ.516 కోట్లతో మాధ్యమిక పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మించబోతున్నాం. ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేస్తాం.

**మాఫియాల అణచివేత:** రాష్ట్రంలోని ఇసుక, భూముల ఆక్రమణ, మద్యం, ఖనిజ, ఎర్రచందనం మాఫియాలన్నింటినీ అణచివేస్తాం. శాంతిభద్రతలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది.

**పొరుగు రాష్ట్రాలతో సఖ్యత:** పొరుగు రాష్ట్రాలన్నింటితో సుహృద్భావ సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తాం. అదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ఏమాత్రం రాజీపడబోం.

**ఉద్యానవన సీమ:** రాయలసీమ జిల్లాలను కరవు రహిత ప్రాంతాలుగా చేస్తాం. ఈ ప్రాంతాన్ని ఉద్యానపంటలకు నెలవుగా మారుస్తాం. ఇక్కడ సౌర, పవన విద్యుత్ ఉత్పాదనను ప్రోత్సహిస్తాం.

**పరిశ్రమలు- మౌలిక వసతులు**

- రాష్ట్రంలో అన్ని జాతీయ రహదారులు 6 వరుసల మార్గాలుగా, జిల్లాలను కలిపే రహదారులు 4 వరుసల మార్గాలుగా అభివృద్ధి. ఓడరేవులతో రాష్ట్ర, జాతీయ రహదారుల అనుసంధానం.
- రాయలసీమలో ఖనిజాధారిత పరిశ్రమల స్థాపన.
- విశాఖ, తిరుపతి, విజయవాడ మెగా సిటీలుగా అభివృద్ధి. జిల్లాకు ఒకటి చొప్పున 13 స్మార్ట్ సిటీలు. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైలు మార్గాలు.
- ప్రతి గ్రామానికీ పైపుల ద్వారా తాగునీరు, వంట గ్యాస్, ఫైబర్ ఆప్టిక్స్ అనుసంధానం. పారిశుద్ధ్యం మెరుగుకు ప్రాధాన్యం.
- ప్రతి జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి. బీచ్, ఎకో టూరిజాలకు ప్రోత్సాహం.

**సాంఘిక సంక్షేమం**

- ఎస్సీ, ఎస్టీలకు రూ.1.5 లక్షలు, ఇతరులకు రూ. 1లక్ష, పట్టణాల్లో రూ.1.5 లక్షలతో పేదలకు ఇళ్ల నిర్మాణం
- పేద కుటుంబాలకు రూ.2.5లక్షల వరకూ ఉచిత వైద్యం అందేలా ఎన్టీఆర్ ఆరోగ్యసేవ పథకం.
- వక్ఫ్ నిధుల నుంచి ఇమామ్, మౌజన్‌లకు గౌరవభృతి.
- బీసీల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా కాపులను బీసీల్లో చేర్చేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు.
- పేద బ్రాహ్మణులు, ఇతర అగ్రకులాల్లో ఆర్థికంగా వెనకబడినవారికి ప్రభుత్వపరంగా అండ.

**నీటిపారుదల:** గత పదేళ్లలో రూ.95వేల కోట్లు వెచ్చించినా సాగు నీటి సౌకర్యం ఉన్న భూమి విస్తీర్ణం 15వేల హెక్టార్ల మేర తగ్గిపోయింది. 2019కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

**మహిళాభివృద్ధి:** స్వయంసహాయక సంఘాలకు ఇసుక తవ్వకాల అనుమతి. ప్రతి ఇంట్లో ఒకరు స్వయం సహాయ సంఘంలో సభ్యులయ్యేలా ఏర్పాట్లు.

**ధరల అదుపు:** ధరల అదుపునకు ప్రతి జిల్లాలో రెండు సంచార రైతుబజార్ల ఏర్పాటు.

**కర్నూలుకి వరాలు**

- స్మార్ట్ సిటీగా కర్నూలు అభివృద్ధి, ప్రభుత్వాసుపత్రిలో నిమ్స్ తరహా సౌకర్యాలు, సమీపంలోనే విమానాశ్రయం, ఉర్దూ విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటీ, క్రికెట్ మైదానం ఏర్పాటు.
- ఆదోని, ఎమ్మిగనూరుల్లో టెక్స్‌టైల్, అపెరెల్ పార్కులు.
- ఓర్వకల్లు దగ్గర 30వేల ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పట్టణం అభివృద్ధి.
- మహానందిలోని వ్యవసాయ కళాశాలను డీమ్డ్ విశ్వవిద్యాలయ స్థాయికి పెంపు.
- డోన్‌లో మైనింగ్ ఇన్‌స్టిట్యూట్.
- శ్రీశైలంలో పులుల పార్కు, ఆలూరులో జింకల పార్కు, నందికొట్కూరులో పక్షుల పార్కు, బనవాసిలో పశు సంవర్థక పరిశోధన కేంద్రం ఏర్పాటు

**ఆకట్టుకున్న శకటాలు:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శకటాల్లో ముఖ్యమంత్రి ముద్ర స్పష్టంగా కనిపించింది. ఈ ప్రదర్శన సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ శకటంతో మొదలైంది. పవన, సౌర, థర్మల్, జల విద్యుత్ రంగాలు, సూక్ష్మ సేద్యం, నాలెడ్జ్ హబ్, పెట్రో కారిడార్, ఎలక్ట్రానిక్ హబ్, పారిశ్రామిక కేంద్రంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధానం తెలిపేలా ఆ శకటాన్ని రూపొందించారు. చంద్రబాబు ఆలోచనల్లో ఉన్న ప్రాథమిక, సామాజిక, మౌలిక వసతులు, ఉత్పాదక, సేవా, నైపుణ్యాల అభివృద్ధి, పట్టణీకరణ.. మొత్తం ఏడు మిషన్లకు సంబంధించిన వాహనాలు ఆకట్టుకున్నాయి. డ్వాక్రా పథకం ప్రాధాన్యాన్ని తెలిపేలా రూపొందించిన శకటానికి మొదటి బహుమతి లభించింది.

- ఈ కార్యక్రమం ఇచ్చిన ఉత్తేజంతో స్వాతంత్ర్య వేడుకలను ఏటా ఒక్కో జిల్లాలో నిర్వహించాలని నిర్ణయించారు. ■

# కోస్తా తీరం... స్వర్ణ సింహద్వారం

## - కార్యాచరణకు చంద్రబాబు దిశానిర్దేశం

- **నవరత్నాలుగా తొమ్మిది జిల్లాలు**
- **ఉపాధి, ఆదాయ మార్గాల గుర్తింపు**

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వం 13 జిల్లాలకూ ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించింది. విజయవాడలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లాలవారీగా చేపట్టబోయే చర్యల గురించి సవివరంగా వెల్లడించింది. వనరులు, ఆదాయ మార్గాలను గుర్తించి కార్యాచరణకు దిశానిర్దేశం చేసింది. మత్స్య-పాడి-పంట-పరిశ్రమలపై దృష్టిపెడితే అభివృద్ధికి కొదవే లేదని విశ్లేషించింది. తొమ్మిది కోస్తా జిల్లాల ప్రగతిపై ఇచ్చిన సూచనలు ఇలా ఉన్నాయి.

**కోటలు దాటే పలుకులు**
**గడపలు దాటని చేతలు**

**శ్రీకాకుళం**

- వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య పరిశ్రమల ద్వారా జిల్లా స్థూల జాతీయోత్పత్తి వచ్చే అయిదేళ్లలో రూ.2500 కోట్లకు పెరగాలి.
- కొత్తగా రూ.600 కోట్ల ఆదాయాన్ని సాధించడానికి వీలుగా జీడిపప్పు, కొబ్బరి, పైనాపిల్ క్లస్టర్లు ఏర్పాటుచేయాలి.
- మత్స్యపరిశ్రమలో జిల్లాను అగ్రగామిగా నిలబెట్టేందుకు జిల్లాలో ఉన్న 195 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతాన్ని ఉపయోగించుకోవాలి.
- కళింగపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్స్ ఏర్పాటుచేస్తే వచ్చే అయిదేళ్లలో రూ.850 కోట్ల అదనపు ఆదాయం వస్తుంది.

**విజయనగరం**

- వ్యవసాయ అనుబంధరంగాల ద్వారా జిల్లానుంచి రూ.4539 కోట్ల అదనపు ఆదాయం సాధించే అవకాశం ఉంది.
- పారిశ్రామికరంగం ద్వారా ఇక్కడ కొత్తగా 57,400 మందికి ఉద్యోగాలు ఇవ్వొచ్చు.
- మామిడి, అరటిని మాగబెట్టేందుకు అవసరమైన చాంబర్స్ నిర్మించాలి.
- మహిళాసంఘాల ఆధ్వర్యంలో క్షీరగంగ, దూడల సురక్ష, కోళ్ల పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా పాడిపరిశ్రమ నుంచి అదనపు ఆదాయం సమీకరించాలి.
- ఆటోమేటిక్ పడవలు, ట్రాలీలను సమకూర్చి మత్స్యపరిశ్రమను బలోపేతం చేయాలి.
- ఫెర్రోఅల్లాయ్ హబ్స్, గ్రానైట్ యూనిట్స్‌తోపాటు పారిశ్రామిక వృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేయాలి.
- కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఫార్మా పరిశ్రమలను ప్రోత్సహించాలి.
- విజయనగరం, బొబ్బిలికోట, తాటిపూడి రిజర్వాయర్, తోటపల్లి బ్యారేజ్, చింతపల్లిలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి.

**విశాఖపట్నం**

- పాడి, పశు పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా కొత్తగా రూ.2224 కోట్లు ఆదాయం సమకూర్చుకొనే అవకాశం ఉంది.
- కాఫీ మొక్కల పెంపకం, కాఫీ శుద్ధి యూనిట్ల ఏర్పాటు, కాఫీబజార్లు ఇక్కడ కొత్త ఆదాయమార్గాలు.
- విశాఖ-కాకినాడ మధ్య రూ.3.43 లక్షల కోట్ల పెట్టుబడితో చేపట్టే పీసీపీఐఆర్ ద్వారా రూ.1.18 లక్షలమందికి ఉపాధి
- అరకువ్యాలీ, బొర్రాగుహలు, భీమిలి, రిషికొండలను అరతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి.
- గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుచేస్తే చాలా

బహుళజాతిసంస్థలు వస్తాయి. తద్వారా రూ.10వేల కోట్ల అదనపు పెట్టుబడి వస్తుంది.

**తూర్పుగోదావరి**

- ఏజెన్సీ ప్రాంతాల్లో ఔషధ, సుగంధ మొక్కలు, తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించి అదనపు ఆదాయం సాధించాలి.
- చేపలు ఎండబెట్టి, శుద్ధి చేయడంతోపాటు, నిల్వకోసం అందరికీ ఉపయోగపడేలా సామాజిక కేంద్రాలు ఏర్పాటుచేయాలి.
- ఏజెన్సీ ప్రాంతాల్లో చిన్నపాటి జలవిద్యుత్తు కేంద్రాలు ఏర్పాటుచేయాలి.
- హౌస్‌బోట్లు, ఆలయాల టూర్ ప్యాకేజీలు అమల్లోకి తెస్తే పర్యాటకంతోపాటు, ఉపాధి పెరుగుతుంది. దీనివల్ల 18.44 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది.
- ఐటీ ఎస్ఈజెడ్ ద్వారా 1234మందికి ఉపాధి లభిస్తుంది.
- విద్యార్థుల కోసం కాకినాడ జేఎన్‌టీయూలో నాలెడ్జిహబ్ ఏర్పాటుచేయాలి.

**పశ్చిమగోదావరి**

- తగిన మౌలిక వసతులతో ఫిష్‌ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటుచేస్తే అదనంగా రూ.2125 కోట్ల ఆదాయం సాధించవచ్చు.
- పారిశ్రామికరంగంలో వచ్చే అయిదేళ్లలో కొత్తగా 4728 కోట్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నారు. తద్వారా 39,776 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.
- గోదావరి, కొల్లేరు టూరిస్ట్‌సర్క్యూట్స్, గుంటపల్లి బౌద్ధగుహలు అభివృద్ధిచేయాలి. పర్యాటకరంగం అభివృద్ధి ద్వారా 5250 మందికి ఉపాధి లభిస్తుంది..

**కృష్ణా**

- వచ్చే అయిదేళ్లలో జిల్లా స్థూల ఉత్పత్తి రూ.46,282 కోట్ల నుంచి రూ.74,124 కోట్లకు పెరగాలి.
- వరి, మినుములు, చెరకు ద్వారా అదనంగా రూ.3వేలకోట్ల ఆదాయం సాధించాలి.
- తక్కువ ఉత్పాదక ఉన్న వరిపొలాలను మంచినీటి చేపల చెరువులుగా మార్చడంతోపాటు, 2వేల ఎకరాల్లో వెనామీలాంటి ఎగుమతిరకం చేపల పెంపకంవల్ల చేపలరంగం ఆదాయాన్ని రూ.8వేల కోట్లకు పెంచాలి.

**గుంటూరు**

- జిల్లా అభివృద్ధికి మిర్చి, పసుపే ప్రధాన ఆదరువులు. వీటికోసం ఇక్కడ ఎగుమతి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుచేయాలి.
- టైగర్ రొయ్యల ఉత్పత్తిని 300 రెట్లు పెంచుకోవడానికి అవకాశం ఉంది. ఉప్పునీటిలో పసిఫిక్ రొయ్య పెంపకాన్ని మొదలుపెట్టాలి.
- తెనాలిలో మెగాఫుడ్‌పార్క్, వంకాయపాడులో టెక్స్‌టైల్‌పార్క్‌తోపాటు సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటుచేస్తే మంచి ఫలితాలు వస్తాయి.
- పారిశ్రామిక ప్రాంతంలో సర్జికల్ ఎక్విప్‌మెంట్ తయారీ పరిశ్రమలు ఏర్పాటుచేయాలి.

**ప్రకాశం**

- 1,060 కొత్త గ్రానైట్ యూనిట్లతోపాటు పొగాకు శుద్ధికేంద్రాలు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు, పత్తివిత్తన నూనె తయారీ, స్పిన్నింగ్ మిల్లులు ఏర్పాటుచేస్తే జిల్లా స్థూల ఉత్పత్తి రూ.2400 కోట్ల నుంచి రూ.3500 కోట్లకు చేరుతుంది. వీటివల్ల 23,310 మందికి ఉద్యోగాలొస్తాయి.
- రామయపట్నం పోర్టును 5వేల ఎకరాల్లో ఏర్పాటుచేయాలి. దీనికితోడు రూ.5వేల కోట్లతో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ నెలకొల్పాలి.
- కొత్తపట్నం, ఓడరేవు, రామాయపట్నం బీచులను అభివృద్ధి చేయడంతోపాటు జిల్లా కేంద్రంలో బడ్జెట్ హోటళ్లు నిర్మించి పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి.

**నెల్లూరు**

- సూక్ష్మపోషకాహాలు, సేంద్రియ ఎరువులను ప్రోత్సహిస్తే జిల్లాలో వరి ఉత్పాదకత 12-18% పెరిగే అవకాశం ఉంది.
- నిమ్మ, మామిడి, నారింజ పంటలకు వందశాతం బిందుసేద్య సౌకర్యం కల్పిస్తే ఉద్యానవనపంటల నుంచి రూ.736 కోట్ల అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.
- 500 ఎకరాల్లో మల్బరీ మొక్కల పెంపకం చేపడితే 2వేల చేనేత కుటుంబాలకు ఏడాది పొడవునా ఉపాధి లభిస్తుంది. ■

# పరిశ్రమలకు అనువుగా విద్య

- ఐటీఐ, ఇంజనీరింగ్ సిలబస్‌లో మార్పులు..
- కోర్సు పూర్తయ్యాక అప్రెంటిస్‌షిప్ తప్పనిసరి
- నైపుణ్యాభివృద్ధికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు
- తిరుపతిలో ప్రధాన కేంద్రం ఏర్పాటు
- అర్ధంతరంగా చదువు మానేసిన వారికి మళ్లీ అవకాశం
- ప్రత్యేక విధానం అమలు యోచనలో ఏపీ సర్కార్

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికవృద్ధి శరవేగంగా జరగడంతో పాటు సుస్థిర పారిశ్రామిక విధానం అమల్లో ఉండాలంటే యువతలో నైపుణ్యం పెరగాల్సిన అవసరం ఉందని ఏపీ సర్కారు భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. సమాచార సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా భారీ పెట్టుబడులను ఆశించడమే కాకుండా ఈ దిశగా అడుగులు వేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే మానవ వనరులను రూపొందించడంలో ప్రత్యేకంగా కృషి చేయాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం భావిస్తోంది. ప్రస్తుతం పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐ)లు, ఇంజనీరింగ్ కళాశాల్లో వృత్తి విద్యా కోర్సులను పూర్తి చేసిన పలువురు విద్యార్థులు... తాము చదివిన చదువుకు, పరిశ్రమల్లో చేపట్టే కొలువులకు సంబంధం లేకుండా పోతోందని వాపోతున్నారు. ఇదే సమయంలో పారిశ్రామిక వేత్తలు కూడా తమ సంస్థలకు సరిపోయే పరిజ్ఞానం కలిగిన యువత లభించడం లేదని, వారికి సంస్థ తరఫున ప్రత్యేకంగా మూడు నుంచి ఆరు నెలల పాటు శిక్షణ ఇవ్వాల్సి వస్తోందని వాపోతున్నారు. లక్షలాది రూపాయలు వ్యయం చేసి శిక్షణ ఇస్తే.. తర్వాత, అధిక వేతనాలు ఇచ్చే సంస్థలకు వెళ్లిపోతున్నారని, దాంతో శిక్షణా కార్యక్రమాల అమలు అనేది తలకు మించిన భారంగా మారుతోందని ఏపీ సర్కారుకు పారిశ్రామికవేత్తల నుంచి “ఫీడ్‌బ్యాక్” వచ్చింది.

దీంతో పరిశ్రమల వృద్ధికి సమూలమైన మార్పులు చేర్పులు చేయాలని, ఇది విద్యావ్యవస్థతోనే ప్రారంభించాలన్న యోచనకు వచ్చింది. ప్రధానంగా సాంకేతిక శిక్షణలో వినూత్న మార్పులు తీసుకువచ్చి, రాష్ట్రంలో స్థాపించే పరిశ్రమలకు మానవ వనరులు ప్రధాన ముడిసరుకుగా లభించేలా చేయాలని సర్కారు ఆలోచిస్తోంది. దీంతో, ప్రత్యేకంగా ఒక స్కిల్ డెవలప్‌మెంట్ పాలసీని రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వ విభాగాలతో సంప్రదింపులు జరిపింది. వాటి నుంచి ఫీడ్‌బ్యాక్‌ను తెప్పించుకునేందుకు ఐటీ శాఖ ప్రయత్నించింది. పరిశ్రమలకు అనుకూలమైన పాఠ్యాంశం (సిలబస్) ఉండేలా రూపకల్పన జరగాలని నిర్ణయించింది. అదే విధంగా, ఐటీఐ నుంచి ఇంజనీరింగ్ వరకు శిక్షణ లేదా విద్యా సంవత్సరం ముగిశాక, వారికి సర్టిఫికెట్లు ఇచ్చి బయటకు పంపేయడమే తప్ప అప్రెంటీస్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయడం లేదు. ఇకపై తప్పనిసరిగా అప్రెంటిస్‌షిప్‌ను ఇవ్వడాన్ని “కరిక్యులమ్” లో భాగంగా చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది.

ఏ కారణం వల్లనైనా ఐటీఐ, ఇంజనీరింగ్ విద్యను మధ్యలో ఆపేసిన వారిని గుర్తించి, మళ్లీ కొనసాగించే వెసులుబాటు కల్పించాలని యోచిస్తోంది. మొదటి ఏడాది పూర్తి చేసి రెండో సంవత్సరం అనివార్య కారణాలతో చదువు ఆపేస్తే... తర్వాత రెండో సంవత్సరం నుంచి విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థికి అవకాశం కల్పించాలని కూడా ఏపీ సర్కార్ భావిస్తోంది. అదే విధంగా సాంకేతిక పరిజ్ఞానం విశ్వవ్యాపితం అయిన నేపథ్యంలో ఆన్‌లైన్ విద్యావిధానానికి ప్రోత్సాహం ఇవ్వాలని కూడా యోచిస్తోంది. వీటన్నింటిపైనా ఐటీ శాఖ అధికారులు ఇప్పటికే దృష్టి సారించారు. రాష్ట్రంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు (స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్లు) పెద్దఎత్తున ఏర్పాటు చేయాలని, ప్రధాన కేంద్రాన్ని చిత్తూరు జిల్లా తిరుపతిలో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయానికి వచ్చింది. మరికొన్ని రోజుల్లోనే పారిశ్రామిక విధానానికి అనువైన సాంకేతిక విద్యా విధానం అమలుకు ఏపీ సర్కారు తుది రూపు ఇవ్వనుంది. ■

# కొత్త ఆలోచనలకు రూ.1000 కోట్లు

- **కనీస పెట్టుబడి రూ.15 లక్షలు**
- **రాష్ట్రంలో 50 స్టార్ట్ అప్ విలేజీలు**
- **2500 ఆలోచనలకు సహాయం**
- **పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ సర్కారు**

సాంకేతిక పరిజ్ఞాన రంగంలో నూతన ఆలోచనలతో వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. ఆలోచలను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చిన వారికి అవసరమైన మూలధన పెట్టుబడిగా సహాయం చేసేందుకు రూ.1000 కోట్లు అందుబాటులో పెట్టాలని భావిస్తోంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారేందుకు ముందుకు వచ్చే విద్యార్థులు, ఇంజినీరింగ్ పట్టభద్రుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 50 కొత్త ఆలోచనల కేంద్రాలు (స్టార్టప్ విలేజీలు) ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే కేరళలోని స్టార్టప్ విలేజిని సందర్శించిన ఐటీశాఖ ఉన్నతాధికారులు.. ప్రభుత్వ నమూనా, లక్ష్యాలను సిద్ధం చేశారు. కోచిలోని స్టార్ట్ అప్ విలేజి తరహాలోనే రాష్ట్రంలోనూ కొత్త ఆలోచనల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతి, ఇతర భారీ ఐటీ కంపెనీలు, వెంచర్ కేపిటల్ భాగస్వామ్యాల్లో 50 వరకు ఏర్పాటు చేస్తారు. ఈ కేంద్రాలు ప్రారంభమైన మూడేళ్లలో కనీసం 2500 ఆలోచనలు కార్యరూపం దాల్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త ఆలోచనల కేంద్రం విస్తీర్ణం కనీసం లక్ష చదరపు అడుగులుగా ఉండాలని భావిస్తోంది. ఈ కేంద్రాల్లో ఆలోచనలతో ముందుకు వచ్చే వారి కోసం అవసరమైన నిధులను బడ్జెట్, ఇతర వెంచర్ కేపిటల్, తదితర మార్గాల ద్వారా సమీకరించనుంది. దాదాపు రూ.1000 కోట్లను ప్రత్యేక ఖాతాలో పెట్టి, అవసరమైన సహాయం చేస్తుంది. గుర్గావ్‌లోని 91 స్ప్రింగ్‌బోర్డ్, బెంగళూరులోని ఆల్ఫాల్యాబ్, చెన్నైలోని స్టార్టప్ సెంటర్, హైదరాబాద్‌లో కో-వర్క్‌జోన్, కోచిలోని స్టార్టప్ విలేజీని అధ్యయనం చేయనుంది. ఆ స్థాయిలో కొత్త ఆలోచనల కేంద్రాల్లో ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలుంటాయి. కొత్త ఆలోచనలతో వచ్చే ఔత్సాహికులు సింగిల్ విండో విధానం ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వ్యాట్, పురపాలక తదితర అనుమతులు ప్రభుత్వమే కల్పిస్తుంది. నూతన ఆలోచనకు అనుమతి లభిస్తే ఆ ఆలోచన ద్వారా జరిగే వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకుని కనీసం రూ.15 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు పెట్టుబడి సహాయం కల్పిస్తారు. నూతన రాష్ట్రంలో యువతను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, వ్యాపార వృద్ధికి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేయనుంది.

**ప్రభుత్వం పరిశీలిస్తున్న అంశాలు...**

- కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చిన ఔత్సాహికులు అంతర్జాతీయ సర్టిఫికెట్లు, శిక్షణ పొందేందుకు చెల్లించిన ఫీజును తిరిగి చెల్లించాలి.
- ఐఎస్‌బీ, ఎంఐటీ తదితర అంతర్జాతీయ సంస్థలతో కళాశాలలు ఒప్పందాలకు అనువైన వాతావరణం కల్పించాలి.
- ప్రస్తుత ఇంజినీరింగ్ సిలబస్‌ను మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అప్‌డేట్ చేయాలి.
- కోర్సు పూర్తయిన తరువాత ఉద్యోగం పొందే వరకు ఉండే సమయాన్ని (గ్యాప్ ఇయర్) సద్వినియోగం చేసుకునేందుకు ఇంటి వద్దే "స్టూడెంట్ ఎంటర్‌ప్రెన్యూర్" విధానం ఉండాలి.
- కొత్త ఆలోచన కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు హాజరుకు 20 శాతం, 5 శాతం అదనపు గ్రేస్ మార్కులు ఇవ్వాలి.
- పాఠశాల స్థాయిలోనే ఐటీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు. ■

# తీరనున్న గ్యాస్ కష్టాలు

- రెండు రాష్ట్రాల్లో కొత్త డీలర్‌షిప్‌లు
- సిద్ధమవుతున్న చమురు సంస్థలు
- తమకు అన్యాయం జరగనివ్వొద్దంటున్న డీలర్ల సంఘం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గ్యాస్ కష్టాలకు తెరపడనుంది. కొత్త డీలర్‌షిప్‌ల ఏర్పాటుపై ఉన్న స్టేను హైకోర్టు ఎత్తివేసింది. దీంతో ఉభయ రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంత ప్రజలకు దగ్గరలోనే గ్యాస్ డీలర్‌షిప్‌లను ఏర్పాటు చేసేందుకు చమురు సంస్థలు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 1.70 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. 1,140 మంది డీలర్లు ప్రతినెలా దాదాపు 50 లక్షలకు పైబడి వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్‌లో ఒక్కో డీలర్ 30 వేల కనెక్షన్లు, ప్రధాన పట్టణాల్లో 8 వేలు, మండల ప్రాంత డీలర్లకు 6 వేల కనెక్షన్లకు సిలిండర్లను సరఫరా చేసేలా ఏర్పాట్లు ఉండాలి. కానీ, కొంతమంది డీలర్లకు అతి తక్కువ కనెక్షన్లు ఉండగా మరికొందరికి చాలా ఎక్కువగా ఉన్నాయి. రెండు రాష్ట్రాల్లో గ్రామీణ వినియోగదారులు కొన్ని చోట్ల 100 కిలోమీటర్ల దూరం వెళితే తప్ప డీలరును చేరుకోలేని పరిస్థితి ఉంది. వినియోగదారులే అనేక వ్యయప్రయాసలకోర్చి సిలిండర్‌ను తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ ఇబ్బందిని అధిగమించడానికి రెండేళ్ల కిందట చమురు సంస్థలు 1,400 డీలర్‌షిప్‌ల కోసం నోటిఫికేషన్ ఇచ్చాయి. దీనిపై ఉమ్మడి రాష్ట్ర డీలర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. రెగ్యులర్ డీలర్‌షిప్‌ల విషయంలో కనీస సర్వే చేయకుండా, నిబంధనలను పాటించకుండా నోటిఫికేషన్ ఇచ్చారంటూ సంఘం హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది. ఐదు రోజుల కిందట న్యాయస్థానం స్టేను ఎత్తివేసింది. నిబంధనలను పాటిస్తూ కొత్త డీలర్‌షిప్‌లు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. దీంతో కొద్దిరోజుల్లోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో ఉమ్మడి రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు పీవీరావు నేతృత్వంలోని ప్రతినిధులు చమురు సంస్థల అధికారులను కలుస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న డీలర్లకు ఇబ్బందులు లేకుండా కొత్త డీలర్‌షిప్‌లను ఇస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పబోతున్నట్లు తెలిపారు. ■



# నల్లగొండ జిల్లా నడిమధ్య మునగాల

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ఏ జిల్లా ప్రజలు ఎదుర్కోని సమస్యను నల్గొండ జిల్లాలోని మునగాల పరగణా వారు ఎదుర్కొంటున్నారు. ఈ పరగణాలోని 42 గ్రామాల ప్రజలు ఇప్పుడు తమ స్థానికత ఏమిటో తెలియక ఆందోళనకు గురవుతున్నారు. కాకతీయ రాజులు, జమిందార్లు, బ్రిటీష్ పాలకులు, నిజాంపైనా పోరాడి.. ప్రత్యేక తెలంగాణ కోసం కూడా ఉద్యమించిన తాము ఇప్పుడు స్థానికత కోసం పోరాడాల్సి రావటంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నల్గొండ జిల్లాలోని మునగాల పరగణాలోని మునగాల, నడిగూడెం, కోదాడ మండలాల్లో 42 గ్రామాలు తెలంగాణ (నైజాం) ప్రాంతంలోని వరంగల్ సుభాలో ఉండేవి. 1766 నవంబర్ 12న నిజాం నవాబు అసఫ్ జానీ నిజామ్ ఉల్‌ముల్క్, ఈస్ట్ఇండియా కంపెనీల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం మునగాలతోపాటు హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి పరగణాలు బ్రిటీష్‌వారి అధికారంలోకి వెళ్లాయి. 1890 వరకు కీసర జమిందార్లు, 1948 వరకు నాయిని వారు పాలించారు. జమిందార్ల వ్యవస్థ రద్దవడంతో మునగాల పరగణాలోని గ్రామాలను పరిపాలనా సౌలభ్యం కోసం తొలుత జగ్గయ్యపేట నియోజకవర్గంలో, 1962లో హుజూర్‌నగర్‌లో, 1977లో కోదాడ నియోజకవర్గంలో చేర్చారు. మండలాల వ్యవస్థ వచ్చాక మునగాల పరగణా నడిగూడెం, మునగాల మండలాలుగా చీలిపోయింది. మునగాల ఎస్టేట్ 110 చదరపు మైళ్ల విస్తీర్ణంతో 23 గ్రామాలు, 19 శివారు గ్రామాలతో విరాజిల్లేది. 1961 జనాభా లెక్కల ప్రకారం ఈ పరగణాలోని 42 గ్రామాల్లో 39,967 మంది జనాభా ఉండేది.

### సమస్య ఏమిటంటే..

తెలంగాణ ప్రభుత్వం 1956 కంటే ముందున్న వారికే ఫీజు రీయఎంబర్స్‌మెంట్ తదితర పథకాలు అమలు చేస్తామని ప్రకటించటంతో మునగాల పరగణాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. వాస్తవంగా ఈ పరగణా 1956 కంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అంతర్భాగమైనట్లు చరిత్ర చెబుతోంది. ఆనాడు జమిందార్లు, కంపెనీ, బ్రిటీష్‌వారు తమ పరిపాలన సౌలభ్యం కోసం పరగణాను కృష్ణా జిల్లా నందిగామ తాలుకాలో కలిపారు. జమిందార్ల పాలన రద్దయ్యాక 1959 జులై తరువాత తిరిగి నల్గొండ జిల్లాలో కలిసింది.



మునగాల గ్రామం

### నాడు పోరాడిన వారే..

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో మునగాల పరగణా, భద్రాచలం ప్రాంతాలను ఆంధ్ర ప్రజాప్రతినిధులు కోరుకుంటే అవి తెలంగాణలో అంతర్భాగమేనని స్థానికులు ఉద్యమాలు చేశారు. ఒక్క సెంటు జాగా కూడా ఆంధ్రాకు ఇచ్చేది లేదని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు కేంద్రంపై ఒత్తిడి పెంచారు. దీని ఫలితంగా మునగాల పరగణాతోపాటు భద్రాచలంలోని కొన్ని గ్రామాలను తెలంగాణ రాష్ట్రంలోనే ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆనాడు ఒత్తిడి చేసిన ప్రజాప్రతినిధులే నేడు స్థానికత విషయంలో స్పష్టత ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని మునగాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కౌన్సెలింగ్‌కు ఎటు వెళ్లాలి?

ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఈ పరగణా ప్రజలు స్థానికులు కాదంటే ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భౌగోళికంగా తెలంగాణలో ఉన్నవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలా సాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర విద్యార్థులకే ఎంసెట్ తదితర ప్రవేశపరీక్షలు నిర్వహించి సీట్లు కేటాయిస్తుంది. ఇప్పుడు మునగాల విద్యార్థులు ఏ రాష్ట్రం నిర్వహించే కౌన్సెలింగ్‌లకు హాజరవ్వాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం పునరాలోచించి మునగాల పరగణాలోని తెలంగాణ విద్యార్థులకు కూడా పథకాలు వర్తింపజేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ■

# విరూపమవుతోన్న వ్యవస్థాపకులు

- పున్నా కృష్ణమూర్తి

షేక్ మహ్మద్ జాన్ నాగార్జునకొండ మ్యూజియంలో బుద్ధుడు, అమరావతిలోని నంది - గుడిమల్లం పరశురామేశ్వర ఆలయం - హంపిలో యోగ లక్ష్మీనరసింహుడు - అంకోర్‌వాట్‌లో అప్సరసలు... జాన్ చేతిలో పునరాకృతులు పొందినవే!

“తెలుగు వారి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటికాదగ్గ అంశం ఒక్కటీ లేదా? ఉంది! అంటున్నారు, షేక్ మహ్మద్ జాన్! ఎవరాయన? స్టోన్ సర్జన్” నాగార్జునకొండ మ్యూజియంలో బుద్ధుడు, అమరావతిలో నిల్చున్న నంది - గుడి మల్లం పరశురామేశ్వర ఆలయం - హంపిలో యోగ లక్ష్మీనరసింహుడు- అంకోర్ వాట్‌లో అప్సరసలు... జాన్ చేతిలో పునరాకృతులు పొంది నవే! 77 ఏడేళ్ల జీవితంలో ఐదు దశాబ్దాలకు పైగా భారత పురావస్తుశాఖకు సేవలు అందించిన జాన్ వరల్డ్ హెరిటేజ్ సెంటర్‌గా యునెస్కో ఎస్.ఎం.జాన్‌తో ఇంటర్వ్యూ సారాంశం:

పుట్టుకతో రాగల ఆరోగ్యసమస్యలను మూలకణాలు పరిష్కరిస్తాయి. ఒక సమాజానికి రాగల సాంస్కృతిక సమస్యలకు మూలపురుషుల జీవితాలు పరిష్కారాన్ని చూపుతాయి. కాబట్టే “ఫౌండింగ్ ఫాదర్స్” ఆయా సమా జాల పాఠ్యాంశాల్లో జీవించి ఉంటారు! ఈ నేపథ్యంలో సమస్త దక్షిణ భారత దేశాన్నీ ప్రభావితం చేసిన విజయ నగర సామ్రాజ్య (క్రీ.శ. 1336–1556) వ్యవస్థాపకుల గురించి తెలుసుకోవడం అభిలషణీయమే కదా! దురదృష్టవ శాత్తూ ఈ విషయమై మనకు స్పష్టత లేదు!

**కాకతీయ ఆర్మ్యుమెంట్!**

హరిహరరాయలు-బుక్కరాయలు (రాయ సోదరులు) కాక తీయ సామ్రాజ్యపు కోశాధికారులు. ఢిల్లీ సుల్తానులు ఓరుగ ల్లును ఆక్రమించడంతో దక్షిణానికి ప్రయాణించి, కంప్లి (బళ్లారి జిల్లా) రాజైన రామనాధుని ఆశ్రయం పొందారు. కంప్లి సైతం





ఢిల్లీకి తలవంచిన నేపథ్యంలో బందీలుగా ఢిల్లీ వెళ్తారు. మతం మార్చు కుని, తమ "సత్ప్రవర్తన"తో సుల్తానుల ఔదా ర్యంతో గవర్నర్ల హోదా తో కంప్లి వస్తారు. ఢిల్లీలో అస్థిరత ఏర్పడిన నేపథ్యం లో, విద్యారణ్యుల వారి ఆశీస్సులతో హంపి (ఆనె గొంది)లో హిందూ రా జ్యాన్ని (క్రీ.శ.1336) స్థాపిస్తారు. ఈ వాదనను ప్రొ. వేంకటరంగయ్య, నీలకంఠశాస్త్రి, లూయిస్ రైస్,ఏ.వి.స్మిత్, రాబర్ట్ సీవెల్ తదితరులు చారి త్రక ఆధారాలతో నిర్ధారిం చారు. విద్యారణ్య కాల జ్ఞానం, విద్యారణ్య వృ త్తాంతం, విశ్వనాధరత్నా కరం తదితర గ్రంథాలు కూడా "కాకతీయ ఆర్గ్యుమెంట్"గా ప్రాచుర్యంలో ఉన్న పై అంశాలనే సమర్థిస్తున్నాయి!

**కన్నడ కథనాలు!**

"రాయ సోదరులు" హంపీ స్థానికులని, ఇక్కడే పుట్టారని, హంపి విరూపాక్ష స్వామి వీరి కులదైవమని, రాజముద్రికలో కూడా విరూపాక్షుడే ఉన్నాడని, వీరు ఈ ప్రాంతపు సంగమ -యాదవ రాజుల బంధువులని, హోయసల రాజులతో వైవాహిక సంబంధాలున్నాయని కన్నడ పండితులు వాదిస్తు న్నారు. పాఠ్యాంశాలు, పర్యాటక సాహిత్యం హరిహర బుక్కరాయలు కన్నడిగులనే తెలియజేస్తున్నాయి! "రాయ సోదరుల" గురించి పై మాటలకు పరిమితమవుతూ వారి "ఆచూకీ" ని అన్వేషించడంలో తగిన "చొరవ" చూపడం లేదు!

**విరూపాక్ష ప్రాకారంపై "రాయ-సుల్తానులు"**

" హంపి క్షేత్రం దాదాపు 5 లక్షల చదరపు హెక్టార్లలో వ్యాపించి ఉంది. 1,600 కట్టడాల్లో లక్షలాది శిల్పాలున్నాయి. వీరిలో హరి-హరబుక్కరాయలు ఉన్నారా? ఉంటే గుర్తించడం ఎలా? హంపి విరూపాక్షస్వామి ఆలయ ఉత్తర ప్రాకారం (తుంగభద్రానది వైపు) పై ఇరువురు రాకుమారుల శిల్పా లు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇరువురూ భక్తుల వేషధారణలో, ఇరువైపులా అంగరక్షకులతో దేవతలకు అంజలి ఘటిస్తూ నిల్చుని ఉంటారు. తలపాగా, గడ్డమూ, చిరుకత్తి వంటి ఆహార్యంతో "సుల్తానులా?" అన్పిస్తారు ! వీరిలో హిందూ - ముస్లిం చిహ్నాలు కన్పిస్తాయి! ఎందువల్ల? ఢిల్లీ నుంచి గవర్నర్లుగా ప్రస్తుత హంపి ప్రాంతానికి వచ్చిన కొత్తలో "మిశ్రమ" వేషధారణలోని రాయసోదరులకు ఆకృతి ఇచ్చి ఉంటారు!

**శిథిలమైన బుక్కరాయలు!**

ఫిలిమ్స్ డివిజన్ కొన్ని దశాబ్దాల క్రితం రూపొందించిన "ద ఫర్‌గెటన్ ఎంపైర్" లో రెండు విగ్రహాలు ఉన్నాయి.ఆ రెండు విగ్రహాల్లో ప్రస్తుతం ఒక్కటే ఉంది! శిథిలమైంది ఎవరు? సాంప్రదాయాల ప్రకారం మిగిలి ఉన్నది పెద్దవాడైన హరిహరరాయలుగా భావించవచ్చు! ఆయనను కాపాడు కోవాల్సిన బాధ్యత కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై, తెలుగు వారందరిపై ఉంది! ■



లోక్‌సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం




లోక్‌సత్తా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం


గుంటూరు జిల్లా
అమరావతి స్థూపం


కృష్ణా జిల్లా
ఉండవల్లి

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on August 16th, 2014



అదిలాబాద్ జిల్లా కుంటాల జలపాతం

Book-Post
PRINTED MATTER

To,

If not delivered please return to:

**Lok Satta Times**

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad